Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

గురువారం, ఏప్రిల్ 30, 2026 | సంపుటి - 20 | సంచిక 224 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

**మొత్తం 95.1 శాతం ఉత్తీర్ణత**

**96.26 శాతం ఉత్తీర్ణతతో ముందున్న బాలికలు**

**ఫలితాల్లో ములుగు జిల్లా ఫస్ట్.. హైదరాబాద్ లాస్ట్**



హైదరాబాద్ : తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందారు.



# ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు

## ప్రతిపాదనలు సిద్ధం చేశాం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్ : ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. మంత్రి బుధవారం మీడియాతో మాట్లాడారు. తుమ్మడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు.

తరువాయి 2లో

## సిఎం రేవంత్‌తో కొత్త డిజిపి ఆనంద్ భేటీ



**తనపై నమ్మకంతో డిజిపిగా నియమించినందుకు కృతజ్ఞతలు**

**నేడు పదవీవిరమణ చేయనున్న ప్రస్తుత డిజిపి**

**1న బాధ్యతలు తీసుకోనున్న ఆనంద్**

హైదరాబాద్ : తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో భేటీ అయ్యారు. రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణలో తనపై నమ్మకం ఉంచి డీజీపీగా బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకు ఈ సందర్భంగా సీవీ ఆనంద్ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణ, డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం,పోలీస్ వ్యవస్థను

2లో



## రిటైర్డ్ ఉద్యోగులకు తీపి కబురు

**బకాయిల చెల్లింపులకు వేయికోట్ల విడుదల**

**ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ**

హైదరాబాద్ : ఇటీవల కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయి లపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా తొలివిడతలో బుధవారం వేయికోట్లను ఆర్థికశాఖ విడుదల చేసింది.

2లో



## దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

**దేశంలో బిజెపి కులమతాల పిచ్చి రేపుతోంది**

**పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**

నిజామాబాద్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబాద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని..

తరువాయి 2లో

## పర్యాటక రంగానికి కొత్త కళ

**హైదరాబాద్‌లో భారీ స్థాయిలో కార్నివాల్ నిర్వహణ**

**పర్యాటక కేంద్రాల్లో వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనలు**

**పర్యాటకశాఖ అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి**



హైదరాబాద్ : రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త కళ తీసుకురావాలని ఉన్నతాధికారులను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన పర్యాటక మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త శోభను తీసుకొచ్చేందుకు పలు అంశాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చించారు. హైదరాబాద్‌లో భారీ స్థాయిలో కార్నివాల్ నిర్వహణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

తరువాయి 2లో

## అధికారం రావడం.. పోవడం రొటీన్ వ్యవహారం



- హామీలు గుప్పించి..ప్రజలను మోసం చేస్తున్న రేవంత్
- కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగం అవుతామని కెసిఆర్ ఆనాడే హెచ్చరించారు
- రేవంత్‌తో నాకేమీ వ్యక్తిగత పంచాయితీ లేదు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ : అధికారం రావడం పోవడం రొటీన్‌గా జరిగే తంతు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. నాయకులు, ప్రభుత్వాలు మారుతుంటాయి. ప్రజల స్థితిగతులు మారుతున్నాయా లేదా అని ఆలోచించడం లేదని తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జాయినింగ్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. అధికారం తమకు కొత్తేం కాదని వెల్లడించారు. మొన్ననే తమ పార్టీ ఏర్పడి 25 ఏళ్లు పూర్తిచేసుకుందని గుర్తు చేశారు.

2లో



## ఐదు రాష్ట్రాల్లో విజయంతో హ్యాట్రిక్

**బెంగాల్లో ఓటింగ్ పెరగడం ప్రజల ఉత్సాహానికి సంకేతం**

**బెంగాల్లో బిజెపి అధికారంలోకి రాబోతోంది**

**మే4న ఫలితాలతో ఇది రూఢీ కానుంది**

**గంగా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని మోడీ**

లక్నో : పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావంణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మే 4న ఐదు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచి హాట్రిక్ సాధించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హార్డోయిలో 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బెంగాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావించారు. 'బెంగాల్‌లో ప్రస్తుతం రెండో విడత పోలింగ్ జరుగుతోంది.

తరువాయి 2లో



## నేడు ఎపి టెన్త్ ఫలితాలు విడుదల

**ఎక్స్ వేదికగా వెల్లడించిన మంత్రి లోకేశ్**

అమరావతి : ఏపీలో పదో తరగతి పరీక్ష ఫలితాలు గురువారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్.. ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. గురువారం ఉదయం 11 గంటలకు ఫలితాలు విడుదలవుతాయని మంత్రి వెల్లడించారు. హెడ్ మాస్టర్లు నేరుగా మార్కుల మెమోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. విద్యార్థులు తమ ఫలితాలను వెబ్ సైట్‌లో చూసుకోవచ్చని మంత్రి తెలిపారు.

# పార్టీ కోసం కష్టపడ్డవారికే పదవులు



**ఎంత సీనియర్ అయినా పట్టించుకోను**

**ప్రజలకోసం పాటుపడుతూ..పార్టీ కోసం కష్టపడాల్సిందే**

**దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ టిడిపి**

**పార్టీ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు లోకేశ్ విశేష కృషి**

**సామాన్య మహిళా కార్యకర్తకు పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించాం**

**వచ్చే ఎన్నికల్లో ఇప్పటికన్నా రెట్టింపు ఓట్లు రాబట్టుకునేలా కృషి**

**టిడిపి కార్యవర్గ ప్రమాణస్వీకారంలో చంద్రబాబు పిలుపు**

అమరావతి : తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, రాష్ట్ర పురోగతికి కృషి చేసిన వారికే పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని తెలుగుదేశం అధ్యక్షుడు , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీనియారిటీ ఉంటే పదవులు రావని, సిన్సియార్టీతో పనులు చేసేవారిని ఆదరిస్తామని అన్నారు. తనకు అత్యంత దగ్గర వారైనా కప్పు కాఫీ ఇచ్చి పంపుతానే తప్ప, పార్టీ పదవులు అప్పగించి తప్పు చేయనని స్పష్టం చేశారు. తాను గుడ్డిగా ఎవరికీ బాధ్యతలు అప్పగించనని, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేవారినే ప్రోత్సహిస్తానని చంద్రబాబు నాయుడు తేల్చి చెప్పారు.

2లో

# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ వెల్లడించింది.పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత ఎస్ఎస్సి రిజల్ట్స్ అని టైప్ చేసి హాల్ టికెట్ నెంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు. ఇకపోతే సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియం విద్యార్థుల్లో 89.14 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71 శాతం నమోదయ్యింది. ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30 శాతం ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 89.23 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. గ్రేడ్స్ మాత్రమే కాకుండా స్జబెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు.

# అధికారం రావడం.. పోవడం రొటీన్ వ్యవహారం

తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతోపాటు బీఆర్ఎస్ మాత్రమే నిలబడ్డాయని చెప్పారు. అధికారంలోకి రాకుంటే కొంపలు అంటుకుపోతాయి అనుకోవద్దని నేతలకు సూచించారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ చిలుకకు చెప్పినట్టు చెప్పారని.. తొందరపడకండి ఆగమై ఓటు వేయకండి అని కేసీఆర్ కల్వకుర్తిలో చెప్పిన మాటలను గుర్తు చేశారు. కేసీఆర్ రైతుబంధు ఇచ్చే సమయంలో ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నారా? అని ప్రశ్నించారు.. పెద్ద రైతులకు ఎందుకు ఇస్తున్నారు అంటూ అడిగారన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా రైతుబంధు మాత్రం కేసీఆర్ ఆపకుండా ఇచ్చేవారని తెలిపారు. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో చూడాలని ప్రజలకు సూచించారు. చాలా నియోజక వర్గాల్లో కేసీఆర్ గెలిస్తే చాలు ఈ ఎమ్మెల్యే మాకొద్దు అనుకుని తమ ఎమ్మెల్యేలను ఓడగొట్టారని కేటీఆర్ అన్నారు. అలా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని తెలిపారు. తర్వాత మనకు చాలా షాక్‌లు తగిలాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఆ తర్వాత కేసీఆర్‌కి రెండోసారి ఫ్రాక్చర్ జరిగింది. మన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారి వెళ్లిపోయారు. ఇక రేవంత్ రెడ్డి మీద నాకు గెట్టు పంచాయతీ లేదు. ఇంకా వేరే గొడవ ఏమీ లేదు. కానీ ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వాళ్లు జనాలను మోసం చేశారు. అన్న వస్త్రానికి పోతే ఉన్న వస్త్రం పోతుందని కేసీఆర్ చెప్పారు. కానీ మనం వినలేదు. ఎన్నికల ముందు కల్వకుర్తిలో సర్వే చేయించాం. మన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఓడిపోతాడని క్లియర్‌గా చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉన్నారు కాబట్టి అధికార మార్పిడి కావాలని చాలా మంది జనాలు భావించారని కేటీఆర్ వివరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ వెల్లడించారు.

# నేడు ఏపి టెన్త్ ఫలితాలు విడుదల

అలాగే మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009కు 'హాయ్' మెసేజ్ చేసి ఫలితాలను చూడవచ్చన్నారు. లీప్ యాప్ ద్వారా కూడా విద్యార్థులు తమ రిజల్ట్స్‌ను తెలుసుకోవచ్చని మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 6.30 లక్షల మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాశారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పది పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల ఫలితాల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఫలితాలు విడుదలైన వెంటనే అధికారిక వెబ్‌సైట్లలో హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేసి చెక్ చేసుకోవచ్చు.

# మేము చేయని ప్రజా పోరాటం లేదు

## మంత్రి పదవి కావాలని ఎప్పుడూ అడగలేదు

## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

హైదరాబాద్ : రాష్ట్రంలో టీజేఎస్ పాల్గొనని ప్రజా పోరాటాలు లేవని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. టీజేఎస్ ఆవిర్భావ దినోత్సవంలో ఆ పార్టీ అధ్యక్షుడు కోదండరాం పాల్గొన్నారు. రాజకీయా వ్యూహాల్లో భాగంగానే కాంగ్రెస్‌కు మద్దతిచ్చాం. మంత్రులం, ఎమ్మెల్యేలం కావాలని మాకు లేదు. మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు. అవసరమైనప్పుడు ప్రజలకు తోడుగా ఉన్నాం. మే 12న జరిగే ప్లీనరీలో కీలక నిర్ణయాలు తీసుకుంటాం అని అన్నారు. 'మేము ప్రభుత్వ పదవులు, నామినేటెడ్ పోస్టులు కావాలని అడుగుతున్నాం. ఈసారి మా పార్టీ నేతలకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారని నమ్ముతున్నాం' అని అన్నారు. 'గత ప్రభుత్వంలో ఎవరినైనా కలవాలంటే భయపడే పరిస్థితి ఉండేది. ఇంట్లోనే ఫోన్ పెట్టి, జాగ్రత్తగా రమ్మని చెప్పేవాళ్లు. భయం అంటే ఏంటో గత ప్రభుత్వం చూపించింది' అని విమర్శించారు. అమరుల స్ఫూర్తి యాత్రకు కూడా పర్మిషన్ ఇవ్వలేదని కోదండరాం గుర్తు చేశారు. ప్రజల నుంచి దూరంగా ఉంటే ఏ పార్టీ అయినా బతకదని, అందుకే కేసీఆర్ ఇప్పుడు బయటకు వస్తున్నారని అన్నారు. 'మేం సరిగ్గానే ఉన్నాం. ప్రజలే మారాలని కేసీఆర్ ఆలోచిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. కుటుంబ లోపాలను కవిత బయటపెడుతున్నారని అన్నారు. పార్టీ అంటే కుటుంబమే అని కవిత చెప్పకుండానే చెబుతున్నట్లు ఉందని అన్నారు. ఓట్లు, సీట్లు కావాలంటే పార్టీని వేరేలా నడపాలని.. తాము మార్పు కోసమే పార్టీని నడుపుతున్నామని స్పష్టం చేశారు. అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా ఉండలేమని, ఈసారి కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. ముందు నుంచే నియోజక వర్గాలను ఎంచుకుని పని చేస్తామన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉండాలని కోరుకుంటున్నట్లు కోదండరాం తెలిపారు.

# మేమే లేకపోతే మీరు ఫ్రెంచ్ మాట్లాడిల్సి వచ్చేది

## ట్రంప్‌కు బిట్రన్ రాజు ఛార్లెస్ చురకలు

వాషింగ్టన్ : బ్రిటిష్ వారు లేకపోతే అమెరికా ప్రజలు ఫ్రెంచ్ మాట్లాడాల్సి వచ్చేదంటూ బ్రిటన్ రాజు ఛార్లెస్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఎద్దేవా చేస్తూ చురకలు అంటించారు. మంగళవారం రాత్రి అధ్యక్ష కార్యాలయంలో జరిగిన స్టేట్ డిన్నర్‌లో ఆయన సరదాగా మాట్లాడుతూ.. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా సహాయం చేయకపోతే యూరోపియన్ దేశాల ప్రజలు జర్మన్, జపనీస్ మాట్లాడేవారని ట్రంప్ గతంలో అన్న మాటలను బ్రిటన్ రాజు గుర్తుచేశారు. 'అధ్యక్షా.. అమెరికా లేకపోతే యూరోపియన్ దేశాలు జర్మన్ మాట్లాడేవని మీరు ఇటీవల వ్యాఖ్యానించారు. నేనేం చెబుతున్నానంటే ఒకవేళ మేము లేకపోతే, మీరు ఫ్రెంచ్ మాట్లాడేవారు' అని చార్లెస్ చమత్కరించారు. 250 ఏళ్ల క్రితం అమెరికాకు స్వాతంత్య్రం రాకముందు.. ఈ దేశంపై పట్టు కోసం బ్రిటన్, ఫ్రాన్స్ చేసిన ప్రయత్నం గురించి ఆయన ప్రస్తావించారు. లండన్-వాషింగ్టన్ మధ్య ఉన్న ప్రత్యేక సంబంధాన్ని కొనియాడారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. స్టేట్ డిన్నర్‌లో అద్భుతమైన ప్రసంగం చేసినందుకు బ్రిటన్ రాజును అభినందించారు. ఇరాన్‌తో యుద్ధం విషయంలో తమకు మద్దతిచ్చేందుకు ఆ దేశ ప్రధాని కీర్ స్టార్మర్ ముందుకు రాకపోవడాన్ని విమర్శించారు.

# ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరగనున్న సమీక్షా సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్ట్‌లు నిర్వహించాలి. ప్రతీ మూడు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్ట్‌లు జరపాలి. బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ ల పునరుద్ధరణ కోసం నియమించిన సమన్వయ కమిటీ బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. అఖిఖా డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి. పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పనుల వివరాలను ఎప్పటికప్పుడు ఔఆ÷ాంకు సమగ్రంగా సమాచారం అందించాలి.' అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు.

# పర్యాటక రంగానికి కొత్త కళ

ఈ ఏడాది చివరిలో నవంబర్ లేదా డిసెంబర్‌లో వీటిని నిర్వహించేందుకు ప్లాన్ చేయాలని సూచించారు. రాష్ట్రంలోని కీలక పర్యాటక కేంద్రాల్లో వారాంతంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని తెలిపారు. సోమశిల, రామప్ప, యాదాద్రి ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. గోల్కొండ, తారామతి బరాదరిలలో జరుగుతున్న పనులపై ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షించారు. పర్యాటక ప్రాంతాల్లో కనీస సౌకర్యాల ఏర్పాట్లపై రాజీ లేకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. మరుగుదొడ్లు, టెంట్లు, గ్లాస్ హౌస్‌లు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. రహదారి పక్కన విశ్రాంతి కేంద్రాలు అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రతి టూరిజం ప్రాజెక్ట్‌కు నోడల్ అధికారులను నియమించాలన్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ సమన్వయంతో నగరాన్ని సుందరీకరిస్తామని తెలిపారు. స్కైవాక్‌లు, శిల్పాలతో హైదరాబాద్‌కు కొత్త ఆకర్షణ తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. లంగాణను వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. మెడికల్, వెల్నెస్, గోల్ఫ్, ఫిలిం టూరిజంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. మధ్య ప్రాచ్య దేశాల్లో తెలంగాణ టూరిజంపై ప్రచారం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. చైనా, వియత్నాం టూరిజం మోడళ్ల గురించి అధ్యయన యాత్రలపై ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. వరంగల్, సోమశిలలో త్రీ స్టార్, ఫైవ్ స్టార్ హోటళ్ల ప్రతిపాదనలు వచ్చాయని మంత్రి జూపల్లి చెప్పారు. రామప్ప దేవాలయం వరకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాజెక్టులకు నిర్దిష్ట కాలపరిమితితో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు తీపి కబురు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టమైన ఆదేశాల మేరకు, ఉద్యోగుల పెండింగ్ బకాయిల కోసం రూ. 1000 కోట్ల నిధులను ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఈ మేరకు నిధుల విడుదల చేయటం జరిగింది. గత ఏడాది ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల సందర్భంగా ప్రభుత్వం నెలకు రూ. 700 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. ఆ ప్రకారంగా మార్చి 2026 వరకు ప్రతినెల ఉద్యోగులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం అమలు చేసింది. అయితే, ఉద్యోగుల ఆర్థిక అవసరాలను, వారు పడుతున్న ఇబ్బందులను స్వయంగా గమనించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఆ మొత్తాన్ని రూ. 1000 కోట్లకు పెంచాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ నెలకు సంబంధించిన వెయ్యి కోట్ల రూపాయలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలను సర్కార్ చెల్లించింది. దీంతో 2025 అక్టోబర్ వరకు బకాయిలను ప్రభుత్వం క్లియర్ చేసింది. గతంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు ప్రతి నెల ఉద్యోగుల బకాయిల కోసం ప్రభుత్వం రూ.700 కోట్ల చొప్పున చెల్లిస్తూ వస్తోంది. ఏప్రిల్ బకాయిల చెల్లింపులను రూ.700 కోట్ల నుంచి రూ.1000 కోట్లకు పెంచింది. మిగిలిన ఉద్యోగులకు సంబంధించి త్వరలోనే నెలకు వెయ్యి కోట్ల చెప్పున విడుదల చేస్తూ బకాయిలన్నింటీని క్లియర్ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఉద్యోగుల మెడికల్ బిల్లులను కూడా ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా ప్రభుత్వం చెల్లిస్తోంది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలన్నింటినీ ఈ నిధులతో పూర్తిగా క్లియర్ చేశారు. తమ పదవీ విరమణ ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది సీనియర్ సిటిజన్లకు ఇది గొప్ప ఊరటనిచ్చే అంశం. ఉద్యోగుల ఆరోగ్య అవసరాలకు సంబంధించి మెడికల్ బిల్లులను ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా, ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు చెల్లించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ప్రస్తుతం మెడికల్ బిల్లుల చెల్లింపులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. ఉద్యోగుల ఆరోగ్య భద్రత విషయంలో రాజీ పడకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క రోజు కూడా జాప్యం లేకుండా మెడికల్ బిల్లుల చెల్లింపులు రెగ్యులర్ గా జరిగేలా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఉపముఖ్యమంత్రి చొరవతో పెద్ద మొత్తంలో నిధులు విడుదల కావడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

# పార్టీ కోసం కష్టపడ్డవారికే పదవులు

బలమైన కేడర్ కలిగిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. దేశంలో టీడీపీలాగా క్రమశిక్షణ కలిగిన పార్టీ ఎక్కడా లేదని అభిప్రాయపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది.మంగళగిరి పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగాచంద్రబాబు మాట్లాడుతూ..'కార్యకర్తే అధినేత అనే మన సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిద్దాం. లోకేష్ పార్టీలో ప్రక్షాళన తెచ్చి కార్యకర్తలకు బీమా కల్పించారు. ప్రతి పోలింగ్ బూత్‌లోనూ మనం బలపడాలి. వచ్చే ఎన్నికల్లో 2024లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ రావాలి. అన్ని సమీకరణలు చూసి కార్యవర్గాన్ని ఎంపిక చేశాం. సీనియారిటీ, సిన్సియారిటీ, కమిట్‌మెంట్ చూసి పదవులకు ఎంపిక చేశాం. 4 దశాబ్దాలుగా కమిటీలను నియమిస్తున్నాం. కానీ, ఇంతవరకు ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. సీనియర్లను గౌరవిస్తూ కొత్తవారికి అవకాశం ఇచ్చాం. ఒక మండల పార్టీ నేతను పొలిట్ బ్యూరో మెంబర్‌ను చేశాం. సామాన్య కార్యకర్తలకు పార్టీలో పదవులొచ్చాయి' అని అన్నారు. ఒక్క ఓటమితోనే రాజకీయ పార్టీలు చాపచుట్టేస్తున్నాయి. గెలిచినా.. ఓడినా.. సగర్వంగా ఎగిరే జెండా పసుపు జెండా. 44 ఏళ్లలో అనేక సంక్షోభాలు, సవాళ్లను చూశాం. పసుపు జెండా పౌరుషం ఎప్పుడూ తగ్గలేదు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో అధికంగా రావాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తే అధినేత అనేది మన సిద్ధాంతం.. ఆచరణలో చేసి చూపించాం అని చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలే అసలు బలం అని పేర్కొన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ఎప్పుడూ మీసం మెలేస్తారని, ఎవరికీ తలవంచరని అన్నారు. నూతన కమిటీలను ఎన్నో వడపోతలు, వ్యూహాలతో ఏర్పాటు చేశామని చంద్రబాబు తెలిపారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా విధానంగా మార్చుకున్నామని పేర్కొన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని, మహిళా బిల్లుకు పూర్తిగా మద్దతు ఇచ్చామని చెప్పారు. చదువుకున్న వారికి మంత్రి పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు చంద్రబాబు.. రామ్మోహన్ నాయుడు, శబరి, రాజేష్ వంటి యువ నాయకులను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని, ట్రైనింగ్ క్లాసులు నుంచి కార్యకర్తల సంక్షేమం వరకు సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాలు తీసుకురావాలనే లక్ష్యంతో లోకేష్ కృషి చేస్తున్నారని చంద్రబాబు తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీకి రావడానికి లోకేష్ కృషే కారణమని పేర్కొన్నారు. ఆయన సామర్థ్యాన్ని గుర్తించి వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించామని చెప్పారు. అది పదవి కాదని, అత్యున్నత బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో టీడీపీ బలం పెరగాలని, 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్లకంటే మరింత ఎక్కువ ఓట్లు సాధించాలని పిలుపునిచ్చారు. గతంలో కార్యకర్తలు ఎదుర్కొన్న కష్టాలు తనకు గుర్తున్నాయని అన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ కేంద్ర సహకారంతో గట్టెక్కిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఒక్కో అడుగు ముందుకు వేస్తూ వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని అన్నారు. నిలిచిపోయిన కేంద్ర పథకాలను పునరుద్ధరించామని, అప్పులను రీషెడ్యూల్ చేస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని, ప్రజలకు వాట్సాప్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. గూగుల్ క్లౌడ్ ఏఐ డేటా సెంటర్ సహా పలు ఐటీ సంస్థలను తీసుకువచ్చి విశాఖపట్నాన్ని టెక్ నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రత్యర్థి పార్టీపై కూడా చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఇప్పుడు కూడా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి నిధులు వస్తుంటే వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఫేక్ ప్రచారంతో ప్రజల్లో అనుమానాలు కలిగించడంలో ప్రత్యర్థి పార్టీ ముందుంటుందని విమర్శించారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, కుట్రలకు ఇక కాలం చెల్లిందని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ చేస్తున్న విధ్వంసాన్ని అనునిత్యం ప్రజలకు చెప్పాలని అన్నారు. కిల్లింగ్ మనస్తత్వంతో ఉన్న పార్టీకి సంక్షేమం పట్టదని.. అభివృద్ధి అంటే గిట్టదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు తీసుకువస్తుంటే వాటిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని.. అయినప్పటికీ ప్రభుత్వంపై విశ్వాసంతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ప్రత్యర్థి పార్టీ కుట్రలకు ఇక కాలం చెల్లిందన్నారు. 'ఓసీడీ అనేది ఓ వ్యాధి.. గొడ్డలి పార్టీకి ఇప్పుడు సీసీడీ వ్యాధి సోకింది. క్రెడిట్ చోరీతో గొడ్డలి పార్టీ అనారోగ్యానికి గురైంది. వీళ్లని ఇలాగే వదిలేస్తే.. దేశానికి స్వాతంత్య్రం కూడా తామే తెచ్చామని చెబుతారు. ఆపరేషన్ సిందూర్‌కు డ్రోన్లు కూడా ఇచ్చామని గొడ్డలి పార్టీ చెప్పేలా ఉంది. ఫేక్ ప్రచారంతో మనకే అనుమానం వచ్చేలా చేయడంలో గొడ్డలి పార్టీ ముందుంటుందని అంటూ సీఎం చంద్రబాబు వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# ఐదు రాష్ట్రాల్లో విజయంతో హ్యాట్రిక్

ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్టు తెలుస్తోంది. మొదటి విడతలో మాదిరిగానే ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి.గత ఆరేడు దశాబ్దాల్లో ఎవరూ ఊహించని విధంగా భయరహిత వాతావరణంలో ఓటింగ్ జరుగుతోంది. ఓటింగ్ ముగియడానికి మరికొద్ది గంటలే ఉన్నాయి. ప్రజలు ఇదే ఉత్సాహంతో ప్రజాస్వామ్య పండుగలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాను అని మోదీ అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధించనుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఫలితాలతో అభివృద్ధి భారత్ సంకల్పానికి మరింత బలం చేకూరనుందని చెప్పారు. 594 కిలోమీటర్ల పొడవైన 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆధిత్యనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. గంగా మాత ఆశీర్వాదంతో ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్ట్ సాకారమైందని అన్నారు. గంగా ఎక్స్‌ప్రెస్‌వేను యూపీ అభివృద్ధికి కొత్త జీవన రేఖగా ఆయన అభివర్ణించారు. పశ్చిమ బెంగాల్‌లో భారీ ఆధిక్యంతో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాగా, సుమారు 36,230 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గంగా ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం జరిగింది. భారతదేశపు అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు ప్రాజెక్టులలో గంగా ఎక్స్‌ప్రెస్‌వే కూడా ఒకటి. ఉత్తరప్రదేశ్‌లో అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే ఇదే కావటం విశేషం. గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఆరు లైన్‌ల యాక్సెస్-కంట్రోల్డ్ కారిడార్. 8 లైన్ల వరకు విస్తరించుకునే అవకాశం ఉంది. 12 జిల్లాల గుండా.. మీరట్ నుంచి ప్రయాగ్‌రాజ్ వరకు ఈ ఎక్స్‌ప్రెస్‌వే విస్తరించి ఉంది. ఇది కేవలం ఒక రహదారిగానే కాకుండా.. పారిశ్రామిక, లాజిస్టిక్స్, అభివృద్ధి కారిడార్‌గా పనిచేయాలనే భారీ లక్ష్యంతో రూపొందించబడింది. గంగా ఎక్స్‌ప్రెస్‌వేలోని నాలుగు సెక్షన్లలో మూడింటిని అదానీ గ్రూప్ నిర్మించింది. గంగా ఎక్స్‌ప్రెస్‌వే కారణంగా మీరట్, ప్రయాగ్‌రాజ్ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది. మీరట్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ప్రయాణించాలంటే.. 11-12 గంటల సమయం పడుతోంది. గంగా ఎక్స్‌ప్రెస్‌వే అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం 6 గంటలకు తగ్గుతుంది.

# దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కేసీఆర్ పాలన తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని మహేశ్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరో పార్టీ పోటీ లేదన్నారు. మంచి నమూనాతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని.. ఏడాది కాలంలో 4 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌తో కొత్త డిజిపి ఆనంద్ భేటీ

ప్రజలకు మరింత చేరువ చేసే అంశాలపై సీఎం ఈ సందర్భంగా పలు సూచనలు చేసినట్లు సమాచారం. గతంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉన్న సీవీ ఆనంద్, ఇప్పుడు రాష్ట్ర పోలీస్ బాస్ గా పగ్గాలు చేపట్టడంతో పోలీస్ శాఖలో సరికొత్త ఉత్సాహం కనిపిస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి సీవీ ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలుపారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా విధులు నిర్వహించాలని సూచించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ (1991 బ్యాచ్)ను డీజీపీగా నియమిస్తూ సీఎస్ కే.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత డీజీపీ బి.శివధర్‌రెడ్డి ఏప్రిల్30న పదవీవిరమణ పొందనున్నారు. ఈ క్రమంలోనే మే 1న సీవీ ఆనంద్ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారుల్లో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ ఐపీఎస్ అధికారి. ఇటీవలే యూపీఎస్సీ డీజీపీ పోస్టుకు అర్హులైన ఐపీఎస్‌ల జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పంపిన విషయం తెలిసిందే. అందులో సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యామిశ్రా పేర్లు ఉన్నాయి. అయితే ఈ ముగ్గురిలో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ కావడంతో డీజీపీ హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్(-హెచ్ఓపీఎఫ్)గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి డీజీపీలు నియమితులైన అందరూ తొలుత ఇంచార్జి డీజీపీగాలు బాధ్యతలు నిర్వహించగా.. సీవీఆనంద్ మాత్రం పూర్తిస్థాయి డీజీపీగా నియమితులు కావడం గమనార్హం. డీజీపీగా 2028 జూన్ వరకు సీవీ ఆనంద్ కొనసాగనున్నారు.

# పోలీస్ యూనిఫామ్‌లో రీల్స్

## దొంగపోలీస్ రవిని అరెస్ట్ చేసిన పోలీసులు

## ఒంగోలుకు చెందిన వ్యక్తిగా గుర్తింపు

హైదరాబాద్,ఏప్రిల్ 29 : పోలీస్ యూనిఫాంలో సెక్యూరిటీ కళ్లు గప్పి తెలంగాణ సచివాలయం లో రీల్స్ చేసి అందరినీ గందరగోళపర్చిన సుడో పోలీస్‌ను ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. నిందితుడు ఏపీలోని ఒంగోలుకు చెందిన రవి అలియాస్ నిఖిల్ యాదవ్‌గా గుర్తించిన సైఫాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఫ్యామిలీతో హైదరాబాద్ కు వచ్చిన రవి.. సచివాలయంలో సెక్యూరిటీగా డ్యూటీ చేస్తున్నాను..సీఎం రేవంత్ రెడ్డిని కలవాలంటే నాకు ఫోన్ చేయండి అంటూ సోషల్ మీడియాలో ఓ వీడియోను షేర్ చేశాడు. నెట్టింట వీడియో వైరల్ కావడంతో పెద్ద దుమారం రేగింది. ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. పోలీసుల విచారణలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. అతను సచివాలయంలో సెక్యూరిటీ కాదని .. ఓ సాధారణ వ్యక్తి అని.. కేవలం రీల్స్ చేసి వైరల్ అవడం కోసం ఇలా చేశాడని పోలీసులు గుర్తించారు. ఆ రీల్స్ చేసింది ఒంగోలు రవి అలియాస్ నిఖిల్ యాదవ్ గా గుర్తించారు. ఫ్యామిలీ తో కలిసి సచివాలయంలో ఫొటోలు దిగుతామని సెక్యూరిటీని బతిమలాడి లోనికి వెళ్లినట్లు గుర్తించారు. తర్వాత సచివాలయం ప్రాంగణంలో రీల్స్ చేసి సోషల్ మీడియా ఎ÷-లాట్ ఫాం ఇన్ స్టాలో పోస్ట్ చేశాడు. రవి చేసిన ఈ వీడియో నెట్టింట వైరల్ కావడంతో పోలీసులు షాక్ తిన్నారు. రవికోసం ఆరా తీసిన పోలీసులు అతని అడ్రసు, వివరాలు సేకరించారు. చివరికి అతన్ని పట్టుకున్నారు. అప్పటికే రవిపై చీటింగ్ కేసుతోపాటు ఐటీ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. బుధవారం రవి అలియాస్ నిఖిల్ యాదవ్ ను అరెస్ట్ చేశారు.

## పంచాయితీ అధికారులకు పదోన్నతులు

### తెలంగాణ సర్కార్ పచ్చజెండా

హైదరాబాద్,ఏప్రిల్ 29 : తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ అధికారుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. గ్రామ పంచాయతీ అధికారుల పదోన్నతులకు తెలంగాణ సర్కార్ పచ్చ జెండా ఊపింది. జూనియర్ అసిస్టెంట్లు, జీపీవోలకు 60:40 నిష్పత్తిలో సీనియర్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు కల్పించాలని నిర్ణయించింది. జిల్లా స్థాయిలో రొటేషన్ పద్ధతిలో ఈ పక్రియ సాగనుంది. ఈ కొత్త నిబంధనలు 2026 ఫిబ్రవరి 12 నుంచి అమలులోకి రానున్నాయి. దీనివల్ల వేలమంది అధికారులకు లబ్ది చేకూరడమే కాకుండా, గ్రామాల్లో పాలన మరింత పటిష్టం కానుంది. అధికారులు వెంటనే ఈ పక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

# స్కాలర్‌షిప్ నిధుల సమస్యకు పరిష్కారం

## అధికారులతో సమీక్షించిన డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,ఏప్రిల్ 29 : రాష్ట్రంలోని పేద విద్యార్థులు ఎదుర్కొంటున్న స్కాలర్‌షిప్ నిధుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజాభవన్‌లో విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. గత కొంతకాలంగా సాంకేతిక కారణాలు లేదా నిధుల కొరత వల్ల ఆగిపోయిన స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే క్లియర్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ సందర్భంగా మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 'విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదు. అందుకే స్కాలర్ షిప్ విషయంలో సానుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హులైన ప్రతి విద్యార్థికి సకాలంలో నిధులు అందేలా చూస్తాం. విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రాధాన్యత. స్కాలర్‌షిప్ నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేసి, విద్యార్థులకు భరోసా కల్పిస్తాం' అని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొని, ప్రస్తుత నిధుల స్థితిగతులు, పెండింగ్ దరఖాస్తుల వివరాలను డిప్యూటీ సీఎంకు వివరించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్న విద్యార్థులకు పెద్ద ఉపశమనం కలగనుంది.

# అనూహ్యంగా పెరిగిన ఇంధన విక్రయాలు

## రాష్ట్రంలో తగినన్ని పెట్రో,డీజిల్ నిల్వలు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం

హైదరాబాద్,ఏప్రిల్ 29 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజుల నుంచి పెట్రోల్, డీజిల్ కొరతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లోని పెట్రోల్ బంక్‌ల్లో పెట్రోల్, డీజిల్‌కు కొరత ఏర్పడడంతో పలు బంక్‌లు మూతబడ్డాయి. దీంతో వాహనదారులు తీసి ఉన్న బంక్‌ల వద్ద బారులు తీరారు. తాజాగా, పెట్రోల్, డీజిల్ కొరతపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. రాష్ట్రంలో ఎక్కడా కొరత లేదని, కావాల్సినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో ఇంధన విక్రయాలు అనూహ్యంగా పెరిగాయి. పారిశ్రామిక డీజిల్ ధరలు పెరగడంతో, బల్క్ వినియోగదారులు కూడా రిటైల్ బంకులపై ఆధారపడటం వల్ల సాధారణ బంకులపై ఒత్తిడి పెరిగింది. దీనికి తోడు ధరలు పెరుగుతాయన్న వదంతులతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పరిస్థితిని సమీక్షించిన ప్రభుత్వం, ఇంధన సరఫరాలో అంతరాయం కలగకుండా హై అలర్ట్ ప్రకటించాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4,536 బంకుల ద్వారా నిరంతర సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటోంది. ఇంధన సరఫరాలో సమస్యలు ఉన్నా లేదా ఫిర్యాదులు చేయాలన్నా 1967 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయండి. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు జిల్లాల్లో ఇంధన నిల్వలపై ప్రభావం పడకుండా ప్రభుత్వం ప్రత్యేక నిఘా పెట్టింది. రాష్ట్రంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. వదంతులను నమ్మి అనవసరంగా ఆందోళన చెందవద్దని అన్నారు.

# అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీ ప్రారంభించిన శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఏప్రిల్ 29 : ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీ హైనెకెన్ హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో 'హైనెకెన్ బిజినెస్ సర్వీసెస్ ఇండియా' పేరిట ఏర్పాటయ్యింది. దాదాపు 76వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ను బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. ఇది ఫైనాన్స్, డిజిటల్, టెక్నాలజీ, అనలిటిక్స్ రంగాల్లో గ్లోబల్ సర్వీసులను అందించే స్ట్రాటజిక్ సెంటర్ గా పని చేయనుంది. ప్రస్తుతం 300 మందికి పైగా నిపుణులకు కొత్తగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 1600కు చేరుకోనుంది.ప్రపంచ బ్రూయింగ్ రంగంలో 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఒక దిగ్గజ సంస్థ హైనెకెన్. ప్రపంచవ్యాప్తంగా 190కి పైగా దేశాల్లో హైనెకెన్ ఉత్పత్తులు అమ్ముడవుతున్నాయి. 70కి పైగా దేశాల్లో 165 కంటే ఎక్కువ బ్రూవరీలను హైనెకెన్ కలిగి ఉంది

# దర్శకుడు, జర్నలిస్ట్ రఘురామ్ హఠాన్మరణం

హైదరాబాద్,ఏప్రిల్ 29 : తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుంది. ప్రముఖ దర్శకుడు, సీనియర్ జర్నలిస్ట్ బండి రఘురామ్ ( 56) కన్నుమూశారు. హైదరాబాద్ మధురానగర్ లో నివాసముంటున్న ఆయన.. మంగళవారం వాకింగ్ చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. వెంటనే బంధువులు, సన్నిహితులు ఆస్పత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జగిత్యాల జిల్లాకు చెందిన బండి రఘురామ్ కేవలం సినీ దర్శకుడే కాదు. జర్నలిజంలో ఎం.ఫిల్, ఇంగ్లీష్ లిటరేచర్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. లిబియన్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసిన ఆయన, సినిమాలపై ఉన్న మక్కువతో ఆ ఉద్యోగాన్ని వదిలి టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ప్రముఖ దర్శకుడు సానా యాదిరెడ్డి వద్ద 'పిట్టలదొర', 'బ్రహ్మచారి' వంటి చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా, కో-డైరెక్టర్‌గా పనిచేసి దర్శకత్వ మెళకువలు నేర్చుకున్నారు. 2004లో శివాజీ, రమ్యకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన 'వరం' చిత్రంతో రఘురామ్ దర్శకుడిగా పరిచయమయ్యారు. ఆ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించక పోయినప్పటికీ, దర్శకుడిగా ఆయన ప్రతిభను చాటుకుంది. ఆ తర్వాత పలు చిత్రాలకు రైటర్‌గా, ఘోస్ట్ రైటర్‌గా తన సేవలను అందించారు.

# తండ్రికి విలువ ఇవ్వని కవిత అమ్మ ఎలా అవుతుంది

## అన్నమీద కోపంతో తండ్రిని తిడితే ఎలా

## ఎంతయినా కెసిఆర్ ఉద్యమకారుడు కదా

## తనకు పదవి ఇస్తే మరింత బాగా పనిచేస్తా

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



యాదాద్రిభువనగిరి, ఏప్రిల్ 29 : తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కవితను ఉద్దేశించి ప్రశ్నించారు. తన అన్న మీద ఉన్న కోపాన్ని తండ్రి మీద చూపడం తప్పన్నారు. ఈ మేరకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. మద్యం కుంభకోణంలో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని.. కేసు పూర్తి కాలేదని ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులు ఉన్నాయని పార్టీ పెట్టడమంటే పాన్ షాప్ పెట్టేంత సులువైందన్నారు. మంత్రి పదవిపై అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని... మాట నిలబెట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని తెలిపారు. మంత్రి పదవి ఇస్తే మరింత కష్టపడి పనిచేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు, రాజకీయ చర్యలపై స్పందిస్తూ ఆయన పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కవిత పార్టీ ఏర్పాటు విషయాన్ని రాజగోపాల్ రెడ్డి 'బిగ్ జోక్'గా అభివర్ణించారు. అదే విధంగా టిఆర్ఎస్ పేరుతో పార్టీ పెట్టడం మరో జోక్ అని వ్యాఖ్యానించారు. కవితకు ఉన్న గుర్తింపు కేవలం ఒక ఉద్యమకారుడు బిడ్డగా మాత్రమేనని, ఆమె స్వతంత్ర రాజకీయ నాయకత్వం ఇంకా నిరూపించుకోలేదని అన్నారు. మొదటి సమావేశంలోనే తన తండ్రి అయిన కేసీఆర్‌ను విమర్శించడం సరైంది కాదని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తండ్రిపై గౌరవం, ప్రేమ ఉండాలని, అలాంటి విలువలు లేకపోతే ఆమె వ్యక్తిత్వం ప్రశ్నార్థకమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందిఅంటూ ఆయన తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే కవిత అన్నపై ఉన్న కోపాన్ని తండ్రిపై చూపడం సరికాదని అన్నారు. కుటుంబ సమస్యలను రాజకీయ వేదికపైకి తీసుకురావడం సరైన పద్ధతి కాదని ఆయన సూచించారు. కవితపై ఉన్న మద్యం కుంభకోణం ఆరోపణల విషయమై.. ఆమెకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని, నిర్దోషి అని తేలలేదని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం డబ్బులు ఉన్నాయనే కారణంతో పార్టీ పెట్టడం అంత సులువు కాదని, అది పాన్ షాప్ పెట్టినంత ఈజీ కాదని వ్యాఖ్యానించారు. తనంతట తాను పోటీ చేసినా కవితకు డిపాజిట్ కూడా రాదని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఇక తన రాజకీయ భవిష్యత్తుపై మాట్లాడుతూ, అధిష్ఠానం తనకు పెద్ద పదవి ఇస్తే ఆ బాధ్యతను న్యాయంగా నిర్వహిస్తానని తెలిపారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

# అసోంలో బిజెపి హ్యాట్రిక్ విజయం

## అన్ని ఎగ్జిట్ పోల్స్‌లోనూ దాదాపుగా ఇదే అంచనా

## ముఖ్యమంత్రిగా హిమంత్ బిశ్వశర్మకే ప్రజల ఓటు

గౌహతి,ఏప్రిల్ 29 : అస్సాంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకోబోతోంది. బీజేపీ వరుసగా హ్యాట్రిక్ విజయం అందుకోనుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. బీజేపీ 85 నుంచి 95 సీట్లు గెలుచుకోనుందని మాట్రిజ్ ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది. కాంగ్రెస్ పార్టీ 25 నుంచి 32 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. కాగా, బీజేపీ 88 నుంచి 98 సీట్లు గెలుచు కుంటుందని, కాంగ్రెస్ 22 నుంచి 32 సీట్లు, ఇతరులు 3-5 సీట్లు గెలుచుకుంటారని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. 'పీపుల్స్ పల్స్' సైతం బీజేపీకే పట్టం కట్టింది. బీజేపీ 68-72, కాంగ్రెస్ 22-26, ఏజీపీ 7-10, బీపీఎఫ్ 8-9 సీట్లు గెలుచుకుంటాయని తెలిపింది. 'పల్స్ టుడే' అంచనా ప్రకారం బీజేపీకి 88-92 సీట్లు, కాంగ్రెస్‌కు 29-32, ఇతరులకు 4-6 సీట్లు వస్తాయి. ఎస్ఏఎస్ గ్రూప్ సైతం బీజేపీ ఘనవిజయం సాధిస్తుందని తెలిపింది. బీజేపీ 84-90, కాంగ్రెస్ 40-60, ఇతరులకు 2-3 సీట్లు వస్తాయని అంచనా వేసింది. యాక్సిస్ మై' ఇండియా సైతం బీజేపీ క్లీన్ స్వీప్ సాధిస్తుందని ఢంకా బజాయించింది. ఎన్డీయేకు 88 నుంచి 100 సీట్లు వస్తాయని తేల్చిచెప్పింది. కాంగ్రెస్ కూటమికి 24 నుంచి 36 సీట్లు రానున్నట్టు తెలిపింది. 48 శాతం ప్రజలు ముఖ్యమంత్రిగా హిమంత్ బిశ్వ శర్మ వైపు మొగ్గుచూపుతుండగా, 32 శాతం ఓటర్లు కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ వైపు మొగ్గుచూపుతున్నారని పేర్కొంది. కాగా, అస్సాంలో ప్రభుత్వం ఏర్పాటుకు 64 సీట్లు గెలుచుకోవాల్సి ఉంటుంది. ఏప్రిల్ 9న జరిగిన పోలింగ్‌లో రికార్డు స్థాయిలో 85.38 శాతం పోలింగ్ నమోదైంది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. బెంగాల్ ఎన్నికలు ముగియడంతో బుధవారం సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి.

# బెంగాల్లో ముగిసిన రెండోదశ పోలింగ్

## 90శాతం దాటిన పోలింగ్

## మరింత పెరిగే ఛాన్స్ ఉన్నట్లు వెల్లడి

## మళ్లీ తమదే అధికారం అన్న మమతా బెనర్జీ

కోల్‌కతా,ఏప్రిల్ 29 : పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ముగిసింది. 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. అయితే 6 గంటల లోపు క్యూలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం ఈసీ కల్పించడంతో పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది. పోలింగ్ సందర్భంగా చెదురుమదురు హింసాత్మక సంఘటనలు చేటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో ఓటింగ్ ఆలస్యంగా మొదలైంది. పలుచోట్ల బిజెపి, టిఎంసి కార్యకర్తలు ఘర్షణలకు దిగారు. అయితే సిఆర్‌పిఎఫ్ పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండడంతో పెద్దగా ఘర్షణలు చోటు చేసుకోలేదు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటేశారు. ఎండలను సైతం లెక్కచేయకుండా పోలింగ్‌లో పాల్గొన్నారు. కాగా, పోలింగ్ పూర్తయిన వెంటనే టీఎంసీ గెలుపుపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. తమకు అందిన సమాచారం ప్రకారం బీజేపీ బెంగాల్‌లో ఓటమి చవిచూడనుందని, మూడింట రెండు వంతుల మెజారిటీతో టీఎంసీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని తెలిపారు. దీనికి ముందు తాను అభ్యర్థిగా నిలబడిన భవానీపూర్ నియోజకవర్గంలో తన ఓటు హక్కును మమతా బెనర్జీ వినియోగించుకున్నారు. సీఆర్‌పీఎఫ్, కేంద్ర బలగాలపై నిప్పులు చెరిగారు. ఒక్క పోలింగ్ బూత్‌కు కూడా సురక్షితంగా లేదన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లు సీఆర్‌పీఎఫ్ గుప్పిట్లోకి వెళ్లిపోయాయని, ఎక్కడా కూడా రాష్ట్ర పోలీసులు బూత్ వద్ద కనిపించలేదని చెప్పారు. అర్ధరాత్రి నుంచే సీఆర్‌పీఎఫ్ బలగాలు, కేంద్ర పరిశీలకులు దౌర్జన్యాలకు పాల్పడ్డారని, టీఎంసీ కార్యకర్తల ఇళ్లల్లో చొరబడ్డారని, టార్చర్ పెట్టారని ఆరోపించారు. 1984 నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పటికీ ఈ తరహా ప్రజాస్వామ్యం, దౌర్జన్యాలు తానెప్పుడూ చూడలేదన్నారు.

# జైళ్లశాఖ పాత్ర సమాజంలో కీలకం

## ఖైదీలను సరిదిద్దే ప్రధాన బాధ్యత

## ఢిల్లీ జైలు సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో డిజిపి

హైదరాబాద్,ఏప్రిల్ 29 : జైళ్ల శాఖ పాత్ర సమాజానికి అత్యంత ముఖ్యమని, ఇది సులభమైన పని కాదని డిజిపి శివధర్ రెడ్డి పేర్కొన్నారు. జైలు సేవ అనేది కేవలం నాలుగు గోడల మధ్య తాళాలు వేసే పని కాదని, అది ఖైదీలను సరిదిద్దుతూ సమాజంలో తిరిగి కలిపే బాధ్యత అని చెప్పారు. శిక్షణార్థులు క్రమశిక్షణ, నిష్పక్షపాతిత్వం మరియు వృత్తిపరమైన నైపుణ్యాలను పాటిస్తూ ఖైదీలను గౌరవంతో చూడాలని సూచించారు. వారికి తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఢిల్లీ జైళ్ల సిబ్బందికి ప్రవేశ శిక్షణ కార్యక్రమాన్ని సికాలో తెలంగాణ డీజీపి శివధర్ రెడ్డి ప్రారంభించారు. ప్రాథమిక ప్రవేశ శిక్షణ కార్యక్రమాన్ని ఈరోజు చంచల్‌గూడలోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ (సికా)లో ప్రారంభించారు. శిక్షణ కార్యక్రమం రాష్ట్రాల మధ్య సమన్వయం మరియు సంస్కరణ పరిపాలనలో పరస్పర సహకారానికి ప్రతీకగా నిలుస్తోంది. 2026 సంవత్సరంలో మొత్తం 381 మంది ఢిల్లీ జైళ్ల సిబ్బంది దశలవారీగా శిక్షణకు ఎంపికయ్యారు. నేడు ప్రారంభమైన మొదటి దశలో 62 మంది శిక్షణార్థులు పాల్గొంటున్నారు. వీరిలో 61 మంది ఢిల్లీ జైళ్ల శాఖకు చెందినవారు, 1 తెలంగాణ జైళ్ల శాఖ వార్డర్ ఉన్నారు. ఇది అంతర్రాష్ట్ర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. తొమ్మిది నెలల సమగ్ర శిక్షణ కార్యక్రమం శిక్షణార్థుల్లో వృత్తిపరమైన నైపుణ్యం, క్రమశిక్షణ మరియు మానవతా దృక్పథాన్ని పెంపొందించేలా రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంతర్గత శిక్షణ, జైలు నియమాలు, క్రిమినాలజీ, విక్టిమాలజీ / పెనాలజీ, సైకాలజీ, సోషియాలజీ / సోషల్ వర్క్, క్రిమినల్ చట్టాలు, రాజ్యాంగ విలువలు / మానవ హక్కులు, జైలు పరిపాలనలో సాంకేతికత. బాహ్య శిక్షణ శారీరక వ్యాయామం, బిపిఆర్ / డి ప్రమాణాల ప్రకారం పరేడ్, యోగా / ధ్యానం తదితర అంశాలపై శిక్షణ ఇస్తారు. శిక్షణార్థులు సికా ఆధునిక సదుపాయాలను వినియోగించుకోనున్నారు. వీటిలో సదుపాయాలుతో కూడిన తరగతి గదులు, ఎయిర్ కండిషన్ ఆడిటోరియం, సమృద్ధిగా పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, 400 మందికి వసతి గల హాస్టళ్లు, ప్రత్యేక శిక్షణ మైదానాలు, జిమ్ మరియు పరిశుభ్రమైన భోజనశాల ఉన్నాయి. ఈూ. సౌమ్య మిశ్రా మాట్లాడుతూ శిక్షణ మరియు అంతర్రాష్ట్ర సహకారం సంస్కరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకమని పేర్కొన్నారు. ఢిల్లీ జైళ్ల డైరెక్టర్ జనరల్ సికాపై విశ్వాసం ఉంచి ఇంత పెద్ద సంఖ్యలో సిబ్బందిని శిక్షణకు పంపడం గర్వకారణమని తెలిపారు. ఇది సికా ఉన్నత ప్రమాణాలపై ఉన్న నమ్మకాన్ని సూచిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా జైళ్ల శాఖ అధికారులు మరియు సిబ్బంది శివధర్ రెడ్డి 60వ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు, ఆయన సేవలను స్మరించుకున్నారు.

# రాష్ట్రంలో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

## 90 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం

## 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా

## మొత్తం 8,525 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

## మిల్లులకు చేరిన 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

## పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి




హైదరాబాద్,ఏప్రిల్ 29 : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత వేగంగా, పారదర్శకంగా సాగుతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'ప్రభుత్వం ఈ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం 8,525 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, ఇప్పటికే 6,500కు పైగా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఐకేపీ ఆధ్వర్యంలో 2,623, వివిధ సొసైటీల ద్వారా 3,278 కేంద్రాలు నడుస్తున్నాయి. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు 6,500 లారీలను సిద్ధం చేశారు. ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు చేరింది. ధాన్యం నిల్వ కోసం ముందస్తుగా 20 కోట్ల గన్నీ సంచులను సిద్ధంగా ఉంచారు. ఇప్పటివరకు రూ. 2,031 కోట్ల విలువైన 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. రైతులకు ఇప్పటికే రూ. 323 కోట్ల నగదును వారి ఖాతాల్లో జమ చేశారు. 3.46 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేయడం ద్వారా 64,779 మంది రైతులకు లబ్ధి చేకూరింది. అలాగే, 30,220 మెట్రిక్ టన్నుల సెనగ కొనుగోలు పక్రియ పూర్తయ్యిందని అన్నారు. రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ యాసంగి సీజన్‌లో మొత్తం 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అందులో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను నెలకొల్పింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించేందుకు నిరుటి కంటే ఈసారి కేంద్రాల సంఖ్యను పెంచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపాదించిన 8,525 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే 6,500కు పైగా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఐకేపీ ఆధ్వర్యంలో 2,623 కేంద్రాలు, సొసైటీల ద్వారా 3,278 కేంద్రాలు, ఇతర సహకార సంస్థల ద్వారా 353 కేంద్రాలు పని చేస్తున్నాయి. అన్ని జిల్లాల్లో దాదాపు 43,000 మంది శిక్షణ పొందిన సిబ్బంది కొనుగోళ్లలో పాల్గొంటున్నారు. ఇప్పటివరకు మంగళవారం నాటికి సుమారు 8.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు పూర్తయింది. కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యంలో దొడ్డు, సన్న రకాలుగా విభజించి సేకరణ కొనసాగుతోంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 6,500 లారీలను అందుబాటులో ఉంచారు. ఇప్పటివరకు 7 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం మిల్లులకు తరలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఆటోమేటెడ్ డ్రైయర్లు, క్లీనర్లు, మాయిశ్చర్ మీటర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచారు. అదనంగా, సుమారు 20 కోట్ల గన్నీ సంచులు ముందుగానే నిల్వ ఉంచారు, తద్వారా కొనుగోళ్లు ఎక్కడా నిలిచిపోకుండా చర్యలు తీసుకున్నారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.2031 కోట్ల విలువైన ధాన్యం సేకరించగా.. ఇప్పటికే దాదాపు రూ.323 కోట్లు రైతులకు చెల్లించారు. వెంట వెంటనే చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ధాన్యంతో పాటు రాష్ట్రంలో ఇతర పంటల కొనుగోళ్లు కూడా కొనసాగు తున్నాయి. ఈసారి 43.20 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న దిగుబడి అంచనాలున్నాయి. ఇప్పటివరకు 3.46 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరిగాయి. దాదాపు రూ.830.69 కోట్ల విలువైన కొనుగోళ్లతో 64,779 మంది రైతులు లబ్ధి పొందారు. 1.25 లక్షల మెట్రిక్ టన్నుల సెనగ పంట దిగుబడి ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇప్పటివరకు 30,220 మెట్రిక్ టన్నుల కొనుగోలు జరిగింది. దీనివల్ల 15,933 మంది రైతులు లబ్ధి పొందారు. పొద్దుతిరుగుడు పంటకు 19,808 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేయగా, ఇప్పటివరకు 3,492 మెట్రిక్ టన్నుల కొనుగోలు పూర్తయింది. 2,512 మంది రైతుల నుంచి కొనుగోళ్లు జరిగాయి. అన్ని జిల్లాల్లో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు పారదర్శకంగా, వేగంగా కొనసాగుతున్నాయి. రైతులకు కనీస మద్దతు ధర అందించటంతో పాటు సౌకర్యవంతమైన సేవలు, తక్షణ చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

# సంపాదకీయం

## సామాజిక చైతన్య స్ఫూర్తి...శ్రీశ్రీ !

కవులు ఎల్లప్పుడూ సమాజాన్ని మేల్కొలుపుతూనే ఉంటారు. సమాజ రుగ్మతలను ప్రశ్నిస్తూనే ఉంటారు. ప్రజలను చైతన్యం చేస్తూనే ఉంటారు. ఇలా ఎందరో తమ రచనల ద్వారా...సమాజహితం కోసం కవిత్వాన్ని రాస్తూ వస్తున్నారు. కాలమేదైనా తమకు అనుభవంలోకి వచ్చిన విషయాలను గమనించి వారు ఆయా కాలాల్లో ప్రజా చైతన్య దీపికలుగా వెలుగొందారు. అలాంటి వారిలో శ్రీరంగం శ్రీనివాసరావు ముందుంటారు. ఆయననే మనం శ్రీశ్రీగా పిలుచుకుంటాం. పాడవోయి భారతీయుడా అని శ్రీశ్రీ రాసిన ఓ సినిమా పాటలో స్వాతంత్ర్యం వచ్చెనని, సభలో పెట్టి, సంబరపడిపోకు అంటారు. అవినీతి, బంధుప్రీతి, చీకటి బజారు.. నిరుద్యోగ సమస్య ఇలా అన్నింటిని కలగలిపి రాసిన ఆ పాట నేటికి స్ఫూర్తి దాయకం. నిజంగా నేటికీ అది నిత్య నూతనం. కాలం మారింది. పాలకులు మారారు. కానీ పరిస్థితులు మారలేదు. ఇవన్నీ కూడా ముందే ఊహించి రాసిన మహాస్రష్ట మన శ్రీశ్రీ. తొలినాళ్లలో సంప్రదాయ ఛందస్సుతో భక్తి గీతాలు రాసినా, వెండితెరపై భావుకత పండించే సినీ గీతాలు రచించినా.. ఆయన అసలు సిసలు రూపం మాత్రం సామాజిక చైతన్యం లోనే ఆవిష్కతమైంది. తాను జీవించిన కాలం నాటి సమాజ అవసరాలకు, మార్పులకు అనుగుణంగా స్పందిస్తూ, తన కలాన్ని అభ్యుదయ పదం వైపు మళ్ళించిన తీరు సాటిలేనిది. మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు, అందరి ప్రీతిపాత్రమైన 'శ్రీ శ్రీ' జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మన కర్తవ్యం. 1910 ఎప్రిల్ 30న విశాఖపట్నంలో జన్మించిన శ్రీ శ్రీ, తన అక్షరాలతో తెలుగు సాహిత్యానికి కొత్త దిశను చూపించిన విప్లవ కవి, హేతువాది, అభ్యుదయవాది. ఆయన రచనలు సామాన్యుడి జీవన సమస్యలను, సమాజంలోని అసమానతలను, అణచివేతలను ప్రతిబింబించి, చైతన్యాన్ని రగిల్చాయి. శ్రీ శ్రీ సాహిత్యం తెలుగు కవిత్వంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించి, సామాన్యుడి భాషలో, సమాజ సమస్యలను చర్చించే అభ్యుదయ కవిత్వానికి శ్రీ శ్రీ బాటలు వేశారు. ఆయన అత్యంత ప్రసిద్ధ రచన మహాప్రస్థానం (1950) తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలిచింది. మరో ప్రపంచం, మరో ప్రపంచం, మరో ప్రపంచం పిలిచింది! పదండి ముందుకు, పదండి త్రోసుకు! అంటూ కార్మిక, కర్షక, శ్రామిక వర్గాలను ఉత్తేజపరిచే ఈ కవితా సంపుటి, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని 'మహాప్రస్థానానికి ముందు, మహాప్రస్థానానికి తర్వాత' అని విభజించేలా చేసింది. శ్రీ శ్రీ కేవలం కవిగా మాత్రమే కాక, తెలుగు సినిమా పాటల రచయితగా కూడా తనదైన ముద్ర వేశారు. అల్లూరి సీతారామరాజు సినిమాలో తెలుగు వీర లేవరా, దీక్ష బూని సాగర అనే పాట తెలుగు సినిమా పాటకు జాతీయ స్థాయి గౌరవాన్ని తెచ్చిపెట్టింది. ప్రాస, శ్లేష, అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని సృష్టించడంలో శ్రీ శ్రీ మేటి. ఆయన పాటలు సందర్భానుసారంగా ఆలోచనను రేకెత్తించేలా ఉంటాయి. శ్రీ శ్రీ ఒక హేతువాది, నాస్తికుడు, అభ్యుదయ వాది. ఆయన అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా సామాజిక మార్పుకు కృషి చేశారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరఫున ప్రచారం చేసిన శ్రీ శ్రీ, 1969లో తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యవాదాన్ని సమర్థిస్తూ ప్రదర్శనలు చేశారు. వ్యక్తికి బహువచనం శక్తి అనే ఆయన వాక్యం సమాజంలో చైతన్యాన్ని నింపింది. రాజవీధుల్లో, పండితుల చర్చాగోష్ఠుల్లో, రాజదర్బారుల్లో మాత్రమే వెలుగొందిన తెలుగు సాహిత్యాన్ని సామాన్యుడి చెంతకు తీసుకొచ్చిన మహాకవి శ్రీ శ్రీ అని చెప్పనక్కర్లేదు. నాదొక స్వర్గం! అనర్గళం, అనితర సాధ్యం, నా మార్గం! అంటూ ఆయన చాటిన ఆత్మవిశ్వాసం, తెలుగు జనాన్ని చైతన్యవంతులను చేస్తోంది. ఆయన కవితలు పరుగులు పెడతాయి, సూదుల్లా గుచ్చుకుంటాయి, ఆలోచనను రేకెత్తిస్తాయి. ఆయన సాహిత్య ప్రస్థానాన్ని, బహుముఖీన వ్యక్తిత్వాన్ని ప్రముఖ సినీ కవి వేటూరి శ్రీశ్రీ పుట్టుకతో మనిషి, వృద్ధాప్యంలో మహర్షి, మధ్యలోనే కవి, ఎప్పటికీ ప్రవక్త అన్న వేటూరి మాటలు శ్రీశ్రీ జీవిత కాలక్రమానికి నిలువుటద్దం. సాహితీ లోకంలో ఎన్నో మార్పుల గాలులు వీయవచ్చు, సిద్ధాంతాల తుఫానులు చెలరేగవచ్చు, కానీ శ్రీశ్రీ అనే మహాకవి సష్టించిన అభ్యుదయ భావజాలం అనే సంతకాన్ని ఏ గాలీ చెరిపేయలేదని, దానికి కాలమే కాపలాగా నిలుస్తుందని గుర్తించాలి. శ్రీశ్రీ దృష్టిలో కవిత్వం అంటే కేవలం పదాల పొందిక కాదు. అది ఒక సామాజిక బాధ్యత. కవితా ఓ కవితా! నీ వెలుగుల వెంట పరుగెత్తుతా!' అని పాడుకున్నా, ఆ వెలుగును ఆయన సామాన్యుడి గుడిసెలో వెతకడానికే ప్రయత్నించారు. భావ కవిత్వపు సుకుమారత్వం నుండి 'మరో ప్రపంచం మరో ప్రపంచం మరో ప్రపంచం పిలిచింది' అనే గర్జన వైపు సాగిన ఆయన ప్రయాణం ఒక చారిత్రక అవసరం. 'కాయకష్టం చేసేవాడికి, చెమట చుక్కలు చిందించేవాడికి నా కవిత్వం అంకితం' అని ప్రకటించి నప్పుడు, ఆయన కేవలం ఒక కవిగా కాకుండా సామాజిక విప్లవకారుడిగా అవతరించారు. కుల మతాల చట్రంలో ఇరుక్కుపోయిన సమాజానికి ఆయన అక్షరాలు ఒక శస్త్రచికిత్స వంటివి. 'జగన్నాథ రథచక్రాల్ వస్తున్నాయ్ వస్తుస్తున్నాయ్ పతితులార భ్రష్టులార బాధాసర్పదష్టులార' అంటూ ఆయన ఇచ్చిన పిలుపు సామాన్యుడి గుండెల్లో ఒక ధైర్యాన్ని నింపింది. ఒక కవిగా ఆయన తన సౌందర్యారాధనను కూడా శ్రమలో వెతుక్కున్నారు. అందుకే శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదు అంటూ శ్రామికుడి చెమట చుక్కలో ప్రపంచాన్ని చూశారు. అలాగే యువతను చైతన్య పరచడంలో శ్రీశ్రీ శైలి అనన్యం. సోమరితనాన్ని నిరసిస్తూ ఆయన చేసిన హెచ్చరిక ఇప్పటికీ మార్మోగుతూనే ఉంటుంది. ఎముకలు కుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి.. నెత్తురు మండే, శక్తులు నిండే సైనికులారా రారండి! అని పిలుపునిచ్చినప్పుడు, ఆయనలోని ప్రవక్త స్పష్టంగా కనిపిస్తారు. గాలి ఎటు వీచినా, కాలం ఎటు మళ్లినా తన నిబద్ధతను మార్చుకోని ఆ అక్షర యోధుడు, నిప్పులు కురిపించే కన్నులతోనే వెన్నెల లాంటి స్వచ్ఛమైన అభ్యుదయాన్ని కలగన్నారు. కాలం మారుతున్నా, లోకం కొత్త పుంతలు తొక్కుతున్నా, తెలుగువాడి గుండె చప్పుడై వినిపించే శ్రీశ్రీ సంతకం అక్షర సత్యమై నిలిచి ఉంటుంది. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను అని ప్రకటించిన ఆ మహనీయుడు, తన రచనల ద్వారా సామాన్యుడికి ఆత్మగౌరవాన్ని ప్రసాదించారు.

## ఇంధన సంక్షోభం.. ఏదీ ప్రత్యామ్నాయం?




అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధమేఘాల కారణంగా నేడు మన దేశం నూటికి 80 శాతం ముడి చమురు, 56 శాతం సహజ వాయువును విదేశాలపై ఆధారపడి దిగుమతి చేసుకుంటున్న మూలంగా వీటి సరఫరాలకి తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. దేశ ఆర్థిక ప్రగతికి కీలకమైన ఇంధన రంగాలు ఇలా విదేశాలపై ఎక్కువగా ఆధారపడటం ఎంతటి విపరిణామాలకి దారి తీస్తుందో 1990-91 లో కువైట్ ఇరాక్ యుద్ధంవల్ల మనకి కొంత బోధపడింది. అయినా మన దేశ పాలకులు తగిన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవటంలో అలసత్వం వహిస్తూ ఉన్నారు. దీని మూలంగా నేడు దేశంలో అధిక జనాభా పెరుగుదల మరింత ఇంధన వనరుల అవసరత పెరగటంతో ఈ అమెరికా ఇరాన్ యుద్ధం మూలంగా మన దేశం ఇంధన సంక్షోభంలో నుండి ఇంధన విపత్తులోకి నెట్టివేయబడుతోంది. మన దేశంలో ఎల్‌పిజి గ్యాస్ ఉత్పత్తి 2014 15 లో 9.8 మిలియన్ టన్నుల ఉంటే అదే వినియోగం 18 మిలియన్ టన్నులు. ఇక 202021 లో ఉత్పత్తి 12.8 మిలియన్ టన్నులకి పెరిగింది. అదే వినియోగం 27.6 మిలియన్ టన్నులకి చేరింది. నేడు 202425 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి 13 మిలియన్ టన్నులు ఉంటే వినియోగమేమో ఏకంగా 31.2 మిలియన్ టన్నులుగా నమోదైంది. ౘాశ్రీంశీ =ఘ్మం - బిజెపి ఎత్తుగడలకు 'ఆప్'సోపాలు మన దేశంలో సహజ వాయువు నిల్వలు తక్కువగా ఉన్నందున దేశీయ స్వయం ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. మరి అవసరాలేమో గృహ, వాణిజ్య అవసరాలకి కిరోసిన్, కట్టెలు, పిడకలు వినియోగం తగ్గుతూ స్వచ్ఛ ఇంధనంగా సులువుగా ఆహార పదార్థాలు తయారీకి అనువుగా ఉన్న ఎల్‌పిజి గ్యాస్‌ని ప్రభుత్వాలే రాయితీలు, సబ్సిడీలు ఇస్తూ ప్రోత్సహించాయి. తదనుగుణంగా ఎల్‌పిజి వినియోగం పెరగటంతో విదేశాలపై ఆధారపడి పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకోవాల్సిన వస్తోంది. 'ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ సస్టయినబుల్ డెవలప్‌మెంట్' 2026 ఫిబ్రవరిలో ఇచ్చిన నివేదిక ప్రకారం 2012 13 లో 5.8 మిలియన్ టన్నుల ఎల్‌పిజిని మనం దిగుమతి చేసుకుంటే, 2018 19లో 13.5 కి పెరిగి, 202425 లో 20.7 మిలియన్ టన్నుల ఎల్‌పిజి దిగుమతికి పెరిగింది. దీని వల్ల మన దేశంలో 2024 25లో ఒక లక్ష 12వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం (ఫోరెక్స్)ని కోల్పోయింది.ఇలా ప్రతి ఏటా ఎల్‌పిజి ధరల పెరుగుదల మూలంగా దేశం 80 వేల కోట్ల నుంచి ఒక లక్ష కోట్లని గ్యాస్ ఎగుమతి దేశాలైన ఖతార్, యుఎఇ, రష్యా, సౌదీ అరేబియా, కువైట్, ఒమన్ దేశాలకు చెల్లించాల్సి వస్తోంది.2014-15 లో దేశంలో ఎల్‌పిజి సిలిండర్లు గృహ కనెక్షన్స్ 14.52 కోట్లు ఉంటే, 202425 నాటికి 33 కోట్లకి చేరాయి. దీనిని ప్రధాన కారణం 2016 మే నెల 1వ తేదీన భారత ప్రధానమంత్రి దారిద్ర్యరేఖకి దిగువనున్న మహిళలకు ఉచితంగా ఎల్‌పిజి సిలిండర్స్ కనెక్షన్ పథకాన్ని ప్రారంభించడమే. (ప్రధానమంత్రి ఉజ్జల యోజన (పిఎంయువై) పథకం ద్వారా 2016 నుండి 2026 10 కోట్ల (కొత్త కనెక్షన్స్ చేరి మొత్తంగా దేశంలో నేడు 33 కోట్ల ఎల్‌పిజి సిలిండర్స్ కనెక్షన్స్ నమోదయ్యాయి. 216 బాట్లింగ్ ప్లాంట్స్, 25 వేల అధీకృత డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ కలిగి విపత్కర పరిస్థితుల్లో కేవలం 18 రోజులకే సరిపడ నిల్వలు ఉన్నాయి. భారత్‌కి ఖతార్‌తో సహజ వాయువు సరఫరా కోసం దీర్ఘకలిక ఒప్పందం ఉంది. ఇక యుఎఇ దేశం భారత్‌కి నాలుగవ అతి పెద్ద ముడిచమురు ఎగుమతిదారు, పైగా రెండో అతి పెద్ద ఎల్‌పిజి సరఫరాదారు కూడా. అందుకే అమెరికా కాల్పుల విరమణ సమయంలో హుటాహుటిన మన దేశ విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ యుఎఇకి వెళ్లారు. మన దేశ పెట్రోలియం, సహజ వాయువు కేంద్ర మంత్రి హర్దీప్ సంగ్ ఖతార్‌కి వెళ్లి దేశ ఇంధన భద్రతతోపాటు, మన ప్రవాస భారతీయులు, కార్మికుల భద్రత సంక్షేమం తదితర అంశాలపై చర్చలు జరిపి రావడం ప్రాముఖ్యత సంతరించుకుంది. పశ్చిమాసియాలో శాంతి ప్రక్రియకి భారత్‌తోపాటు జపాన్, సౌత్‌కొరియా దేశాలు కీలక పాతర పోషించాలని ప్రయత్నాలు ముమ్మరం చేయటంతో మన దేశ ఇంధన భద్రతకి భరోసా కల్పిస్తున్నట్లుగా వాతావరణం కనిపిస్తున్నది. అయితే శాశ్వత పరిష్కారానికి, స్వావలంబనకి ప్రత్యామ్నాయాలు మెరుగుపర్చాల్సి ఉంది. ఐఐసిటి (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ) వారు మన దేశంలో బొగ్గు నిల్వలు అపారంగానే ఉన్నందున కోల్ గ్యాసిఫికేషన్ ప్రక్రియ ద్వారా డిఎంఇ (డైమిథైల్ ఈథర్)ని ఉత్పత్తి చేసి మనం నిత్యం వినియోగించే ఎల్‌పిజిలో కలపడం మూలంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని సూచిస్తున్నారు. బిఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్) వారు ఎల్‌పిజిలో ఈ డైమిథైల్ ఈథర్‌ని 20 శాతం మేర వినియోగిస్తే మంచిదే అని అనుమతించారు కూడా. అంతేగాక దీని వలన ప్రతి ఏటా 6.3 మిలియన్ టన్నుల ఎల్‌పిజి దిగుమతి భారం తగ్గి మన దేశానికి అమూల్యమైన విదేశీ మారక నిల్వల నిధులు ప్రతియేటా 4.04 అమెరికన్ బిలియన్ డాలర్లు అంటే (34,200 కోట్ల రూపాయలు) ఆదా అవుతాయని అంచనా వేశారు. ఈ గ్యాస్‌ని రెండు పద్ధతుల్లో తయారు చేయవచ్చు. నేరుగా బొగ్గుని ముడి పదార్థంగా వినియోగించే సింగిల్ రియాక్టర్ క్యాటలిటిక్ ప్రాసెస్‌లో డెరెక్ట్‌గా కోల్ గ్యాసిఫికేషన్ ఆధార్ షిన్‌గ్యాస్ నుండి ఈ 'డై మిథైల్ ఈథర్'ని ఉత్పత్తి చేస్తారు. ఇక ఇన్‌డైరెక్ట్ విధానంలో అయితే మొదట షిన్ గ్యాస్ నుండి మిథనాల్ ఆ తరువాత ఈ 'డైమిథైల్ ఈథర్‌ని ఉత్పత్తి చేస్తారు. కాలుష్యం కూడా తక్కువే.. 2026 ఏప్రిల్‌లో తెలిపింది. వంటగ్యాస్ ఉత్పత్తిలో ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధిస్తే, సమగ్ర సుస్థిరాభివృద్ధికి అదో చక్కటి చోదకశక్తి వనరుగా ఉంటుంది. వికసిత్ భారత్ 2047 విజన్ ఈ పథకాన్ని చేర్చాల్సి ఉంది.

## సోనమ్‌కు బెయిల్‌పై సవాల్

### మేఘాలయ హైకోర్టులో సవాల్ చేయాలని నిర్ణయం

భోపాల్,ఏప్రిల్29 : సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసులో నిందితురాలు సోనమ్‌కి బెయిల్ ఇవ్వడంపై సవాల్ చేయాలని రఘువంశీ కుటుంబం నిర్ణయించింది. సోనమ్‌కు బెయిల్ రావడంపై రాజా రఘువంశీ కుటుంబం ఆశ్చర్యపోయింది. దీనిపై మేఘాలయ హైకోర్టును ఆశ్రయించ నున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సోనమ్ అరెస్టు సమయంలో పోలీసులు చేసిన తప్పిదం వల్లే ఆమెకు బెయిల్ మంజూరైనట్లు తాజాగా బయటకొచ్చింది. దీనిపై బాధిత రఘువంశీ కుటుంబం మేఘాలయ హైకోర్టును ఆశ్రయించేందుకు సన్నద్ధమవుతుంది. భారతీయ న్యాయ సంహిత ప్రకారం.. హత్యకు సంబంధించి నిందితులపై 103(1) సెక్షన్ విధించాలి. కానీ ఈ హనీమూన్ హత్య కేసుకు సంబంధించి సోనమ్ అరెస్టు మెమోలో సెక్షన్ 403(1) అని ప్రస్తావించారు. బీఎన్ఎస్‌లో ఇలాంటి సెక్షనే లేదు. సాంకేతిక తప్పిదం వల్ల ఇలా జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. అయితే, అరెస్టు మెమోలోనే కాకుండా.. కేసుకు సంబంధించిన అన్ని పత్రాల్లోనూ ఇదే సెక్షన్ ప్రస్తావించ డాన్ని మేఘాలయ కోర్టు గుర్తించింది. సాంకేతిక తప్పిదమనే పోలీసుల వాదనలను తిరస్కరించింది. ఈ క్రమంలో సోనమ్ అరెస్టుకి సరైన కారణాలు లేవని పేర్కొంది. దీంతోపాటు సోనమ్‌ను అరెస్టు చేసి తొలిసారి గాజీపుర్‌లోని కోర్టులో హాజరుపరిచినప్పుడు.. న్యాయవాదిని కలిసేందుకు ఆమెకు అనుమతులు ఇచ్చినట్లు రికార్డుల్లో ఎక్కడా లేదని కోర్టు పేర్కొంది. దీని కారణంగా ఆమె మొదట్లోనే తన అరెస్టును సవాల్ చేయలేక పోయిందని గుర్తించింది. ఈ లోపాల వల్ల సోనమ్‌కు బెయిల్ మంజూరుచేస్తున్నట్లు న్యాయస్థానం తీర్పునిచ్చింది. అయితే, అనుమతులు లేకుండా సోనమ్ షిల్లాంగ్ జిల్లాను విడిచివెళ్లకూడదన్న షరతు విధించింది. మధ్యప్రదేశ్‌లోని ఇండౌర్‌కు చెందిన రాజా రఘువంశీ కుటుంబం ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. గతేడాది మే 11న అతడికి సోనమ్ తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. ఆ తర్వాత వీరు కన్పించకుండాపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురై పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలోనే అదృశ్యమైన 11 రోజుల తర్వాత రాజా రఘువంశీ మృతదేహాన్ని సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో పోలీసులు గుర్తించారు. అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులు హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా.. ఉన్నట్టుండి జూన్ 7న ఆమె ఉత్తరప్రదేశ్‌లోని గాజీపుర్‌లో ప్రత్యక్షమైంది. ప్రియుడితో కలిసి ఆమే భర్తను హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ఆమెకు సహకరించిన ప్రియుడు రాజ్ కుశ్వాహాతో సహా మొత్తం ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే, వీరిలో ముగ్గురికి ఇప్పటికే బెయిల్ లభించింది.


## ముందున్నది మండుటెండల కాలం

### మరింత అప్రమత్తంగా ఉండాల్సిందే

హైదరాబాద్,ఏప్రిల్29 : రాష్ట్రంలో భానుడు ప్రచండ భానుడిగా మారాడు. ఎండల ధాటికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. బయటకు వస్తే మాడి మసైపోతారా అన్నట్లుగా ఎండలు దంచి కొడుతున్నాయి. మేలో మరింత తీవ్రంగా ఎండలు ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. రోహిణి కార్తె రాకముందే నిప్పులు కురిపిస్తున్నాడు. అక్కడక్కడా జల్లులు కురుస్తున్నా రాష్ట్రంలో పలుచోట్ల చండప్రచండగా ఎండలు మండుతున్నాయి. దీంతో ఉదయం 9గంటలు దాటిన తర్వాత బయటకు రావాలంటే జనం బెంబేలెత్తి పోతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తీవ్రమైన ఎండలు, వడగాలుల ధాటికి ప్రజలు అల్లాడిపోతున్నారు. దీంతో జనసంచారం లేక రహదారులన్నీ కర్ఫ్యూను తలపిస్తున్నది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత ప్రమాదస్థాయికి చేరినట్టు హెచ్చరించింది. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా మెండోరాలో 46 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా, 12 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని వెల్లడించింది. 2016 ఏప్రిల్ 26న మంచిర్యాల జిల్లా దండేపల్లిలో నమోదైన 48.8 డిగ్రీల తర్వాత ఈ నెలలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత అని పేర్కొన్నది. దీంతో ఆదిలాబాద్, నిర్మల్, పెద్దపల్లి, జగిత్యాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, నల్లగొండ, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. వచ్చే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నదని వివరించింది. ప్రజలకు బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రతలు తీసుకోవాలని కోరింది. ఇదిలా ఉండగా, బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు కరిసే అవకాశం ఉన్నదని తెలిపింది. ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో ఢిల్లీతో సహా 21 రాష్ట్రాలకు జాతీయ మానవ హకుల కమిషన్ పలు కీలక సూచనలు చేసింది. వృద్ధులు, గర్భిణులు, పిల్లలతోపాటు ఉపాధిహామీ కూలీలపై ఈ ఎండల ప్రభావం అధికంగా ఉంటుందని హెచ్చరించింది. అలాంటి వారి రక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరింది.

## ధ్యానయోగం.. దైవమార్గం

ఆలోచనా ప్రవాహాన్ని ఒక ప్రత్యేకమైన వస్తువు మీద గానీ, ఒక భావం మీద గానీ,అవిచ్ఛిన్నమైన తైలధారగా స్థిరంగా ఉంచగలిగితే దానిని 'ధ్యానం' అంటారు.ధ్యానమంటే మనసు లోతును కొలిచే సాధనంగా నిర్వచిస్తారు తాత్త్వికులు. ఆలోచనల వెనుక అంతర్నిహితంగా దాగిఉన్న శక్తిని పరిశీలించటమే ధ్యాన లక్ష్యం. మరి ఈ ఆలోచనల వెనుక ఉన్నది ఏమిటి? అసలు ఎటువంటి ఆలోచనలు లేని మనసును ఊహించగలమా? ఎప్పుడూ మంచి చెడులు, తప్పు ఒప్పులనే పరస్పర విరుద్ధాలైన ద్వంద్వాల చుట్టూ పరిభ్ర మించే ఈ మనసు వెనుక ఉన్నది ఏమిటి? మనసును శోధించటం ద్వారా ఆలోచనలను పరిష్కరించటం, సమాధానపరచటం.. ఇదే ధ్యానం. క్రమక్రమంగా ధ్యానంలో పురోగమిస్తూ ఉన్నత స్థాయిని అందుకున్నప్పుడు ఈ మనసు మనం అనుకున్నంత చెడ్డదేమీ కాదని అవగతమవుతుంది. ధ్యానం సిద్ధించినప్పుడు మనసు నుంచి విషయవాసనలన్నీ తొలగిపోతాయి. అప్పుడు మనసు శుద్ధమై ఆధ్యాత్మిక పరిధిలోకి వస్తుంది. 'ధ్యానం చేసేవారికి దేహాభిమానం తొలగుతుంది. భగవంతుని సాక్షాత్కారం కలుగుతుంది. ఈ జన్మలోనే ముక్తిని పొందుతారు' అంటోంది వేదాంత పంచదశి. హృదయంలో బొటనవేలు పరిమాణంలో ఆత్మ ఉందని కఠోపనిషత్తు చెబుతుంది. నిరాకార నిర్గుణ పరమాత్మ ధ్యానం ఈ హృదయంలో చేయాలి. ఈ హృదయాకాశంలో జ్యోతిని పరమాత్మగానూ, ఆ జ్యోతి మధ్యలో ఉన్న చిన్న జ్యోతిని తన ఆత్మగానూ ధ్యానించాలని స్వామి వివేకానంద ఉద్ఘాటించారు. అలాంటి మహాత్ములు ఆత్మ, పరమాత్మలు ఒకటని చెప్పారు. అందుకే ఏకత్వాన్ని ధ్యానించాలి. హృదయాకాశంలో ద్వాదశ దళాల కమలంపై ఇష్టదేవత చిన్మయమూర్తి ఆసీనుడై ఉన్నట్లుగా భావించి ధ్యానించాలి.



ఆధ్యాత్మికం

# మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ భరోసా

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే పంట విక్రయం చేయాలి
- జిల్లా వ్యాప్తంగా మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ భరోసా కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొక్కజొన్న పండించిన రైతులు తమ పంటను కనీస మద్దతు ధర పై విక్రయించేందుకు జిల్లాలో ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి, పోత్కపల్లి, రేగడిమద్దికుంట, ధర్మారం, జూలపల్లి తదితర ప్రాంతాల్లో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడినట్లు తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ క్రాప్ బుకింగ్ వెబ్‌సైట్‌లో పంట నమోదు చేసుకున్న రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తమ మొక్కజొన్న పంటను విక్రయించవచ్చని తెలిపారు. మొక్కజొన్న పంటను కౌలుగా పండించిన రైతులు సంబంధిత ఏఈఓ ను సంప్రదించి, గ్రామ పంచాయతీ సెక్రటరీ ద్వారా ధృవీకరించబడిన కౌలు ధృవీకరణ పత్రం, కౌలు ఒప్పంద పత్రం (అగ్రిమెంట్ బాండ్), ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను ఏఈఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అనంతరం సంబంధిత ఏఈఓలు కౌలు రైతులను ఆన్‌లైన్‌లో నిర్ధారిస్తారని తెలిపారు. తదుపరి, అదే పత్రాలను కొనుగోలు కేంద్రంలోని సెంటర్ ఇన్‌చార్జ్‌కు సమర్పించిన పక్షంలో మార్క్‌ఫెడ్ అనుమతి తీసుకుని కౌలు రైతులకు కూడా మొక్కజొన్న విక్రయానికి అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. అందువల్ల, జిల్లాలోని మొక్కజొన్న రైతులందరూ ఈ సూచనలను పాటించి, కనీస మద్దతు ధర అయిన రూ. 2400 ప్రతి క్వింటాల్‌కు పొందుటకు తమ పంటను కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు.

# 10వ తరగతి ఫలితాల్లో ఖని నారాయణ పాఠశాల ప్రభంజనం

- స్టేట్ ఐదవ ర్యాంకు సాధించిన ఖని నారాయణ పాఠశాల
- జిల్లా టాపర్‌గా కొండ్ర దీక్షిత

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విద్యారంగంలో తన అప్రతిహత విజయయాత్రను కొనసాగిస్తూ, గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ పాఠశాల మరోమారు సత్తా చాటింది. పదో తరగతి ఫలితాల్లో నారాయణ పాఠశాలకు చెందిన కొండ్ర దీక్షిత 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించి, పెద్దపల్లి జిల్లా ప్రథమ ర్యాంక్ కైవసం చేసుకుంది. విజయాల పరంపర గడిచిన ఐదేళ్లుగా గోదావరిఖని టౌన్ టాపర్‌గా నిలుస్తూ వస్తున్న నారాయణ పాఠశాల, ఈ ఏడాది ఏకంగా జిల్లా స్థాయిలోనే మొదటి ర్యాంకు సాధించి తన రికార్డును తానే తిరగరాసింది. విజయంలో కీలక పాత్రధారులు ఈ అద్భుత విజయానికి కారకులైన ప్రతి ఒక్కరినీ యాజమాన్యం అభినందించింది. ముఖ్యంగా ఈ సక్సెస్ వెనుక ఉన్న డిజిఎం.వెంకట రమణారెడ్డి, ఏజిఎం. అన్నం చైతన్య రావు, ఆర్.ఐ. సత్యం రావు, హై స్కూల్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ రజని, అకాడమిక్ డీన్ ఆంజనేయులు, హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వీరి పర్యవేక్షణ, ప్రణాళికాబద్ధమైన బోధన వల్లే విద్యార్థిని, విద్యార్థులు ఈ స్థాయి మార్కులు సాధించగలిగిందని వారు పేర్కొన్నారు. తల్లిదండ్రుల హర్షం దీక్షిత సాధించిన ఫలితంతో తల్లిదండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గోదావరిఖని ప్రాంతంలో నారాయణ విద్యాసంస్థలపై మాకున్న నమ్మకాన్ని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి అని నాణ్యమైన బోధన, క్రమశిక్షణే మా బిడ్డను జిల్లా టాపర్‌గా నిలబెట్టాయి అని వారు ఆనందాన్ని పంచుకున్నారు. గోదావరిఖని నారాయణ పాఠశాల విజయాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు. విద్యార్థిని విద్యార్థులు విజయాన్ని సాధించినందుకు పాఠశాల యాజమాన్యం ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల ఏజీఎం చైతన్య రావుతో పాటుగా ప్రిన్సిపల్ ఏ రజిని, అకాడమిక్ డీన్ ఆంజనేయులు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## హిందూ ఏక్తా యాత్ర విజయవంతానికై కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి: ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి



**మానకొండూర్, ఎప్రిల్29(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారంలో బిజెపి మండలాధ్యక్షుడు కంది రాజిరెడ్డి అధ్వర్యంలో బుధవారం మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ....వచ్చే నెల 12న కేంద్ర మంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రకు గ్రామాల్లోని హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో హాజరయ్యేలా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మండలంలో పార్టీ పటిష్టతకై పని చేయాలని పిలుపునిస్తూ నూతన మండల కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరచారి, లక్ష్మీపూర్ ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్, రాష్ట్ర నాయకుడు అప్పని తిరుపతి జిల్లా నాయకులు లక్ష్మణచారి, పూదరి రమణ, మండల నాయకులు సోన్నకుల శ్రీనివాస్, ఆంజనేయులు, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ప్రదీప్,రమణయ్య, అశ్విన్ తేజ, శ్రీనివాస్ తదితరులు అధిక సంఖ్యలో సమావేశంలో పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో పోచంపల్లి ఆదర్శ విద్యార్థినిల ప్రతిభ



**మానకొండూర్, ఎప్రిల్29 (ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలో బుధవారం వెలువడిన10వ తరగతి ఫలితాల్లో పోచంపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు కె.శ్రీజ 576,పి వేదశ్రీ 569, బి అలేఖ్య 567, కె.సంజన 561 మార్కులతో అత్యుత్తమ ప్రతిభను కనబరచినట్లు ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు.పరిక్షలు రాసిన 86మందికి 86 మంది విద్యార్థులు100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రకటన ద్వారా తెలిపారు.

## మండల వ్యాప్తంగా అత్యధిక మార్కులు సాధించడం గర్వకారణం: ఎంఈఓ దాసి శ్రీనివాస్

**మానకొండూర్, ఎప్రిల్29(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల వ్యాప్తంగా బుధవారం వెలువడిన10వ తరగతి -- 2026 ఫలితాల్లో 99.64 శాతం నమోదై అత్యధికంగా విద్యార్థులు 558 మార్కులతో విశిష్ట ఫలితాలు సాధించడం గర్వకారణమంటూ ఎంఈఓ దాసి శ్రీనివాస్ ఒక ప్రకటనను విడుదల చేశారు.ప్రభుత్వ పాఠశాలల నుండి ఎ.నిఖిత 550 (ఊటూర్), పోలగాని శివమణి 541(బాలికలు-మానకొండూరు), ఎంజెపి నుండి కె.కీర్తన 584, బి.హర్షిణి 583, అదర్శ పాఠశాల నుండి కొత్తకొండ శ్రీజ 576,పప్పు వేదశ్రీ 569, ప్రైవేట్ పాఠశాలల నుండి వేణువంక విరోనిక 555 (చాణక్య పాఠశాల), కె.అభిజ్ఞ 550 (సరస్వతి గంగిపల్లి) మార్కులు సాధించగా ప్రభుత్వ పాఠశాలలు ఒకెజిబివి విద్యార్థులు అగ్రస్థానాలను దక్కించుకోవడం విశేషమంటూ విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. విద్యార్థుల అద్భుత ఫలితాలకు కారణమైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలే విద్యార్థులు సాధించాలని ఆశిస్తున్నట్లు ఎంఈఓ దాసి శ్రీనివాస్ తెలిపారు.

## క్రీడలతోనే యువతలో చైతన్యం

- బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష - ముగిసిన జై యుగం కప్ క్రికెట్ సంబరాలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నియోజకవర్గ వ్యాప్తంగా గత 15 రోజులుగా బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ శ్రీమతి దాసరి ఉష ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా సాగిన జ్యోతిబా ఫూలే-అంబేద్కర్ జై యుగం కప్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో విజయవంతంగా ముగిసింది.ఓదెల మండల పరిధిలోని కనగర్తి పాఠశాల మైదానంలో ఆర్గనైజర్లు కళ్యాణం మహేష్,మద్దికుంట సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన ఫైనల్ పోరులో కొలనూర్ సందీప్ టీం వర్సెస్ కొమ్మిరె అనిల్ టీం జట్లు తలపడగా,కొలనూర్ జట్టు విజేతగా నిలిచి షీల్డ్ మరియు రూ.10వేల నగదు బహుమతిని గెలుచుకుంది.రన్నరప్‌గా నిలిచిన కొమ్మిరె జట్టు షీల్డ్ తో పాటు రూ.5వేల నగదు బహుమతిని సొంతం చేసుకుంది.అలాగే సుల్తానాబాద్ టౌన్ పరిధిలో జరిగిన పోటీలలో 8వ వార్డు జట్టు విన్నర్‌గా,6వ వార్డు జట్టు రన్నర్‌గా నిలిచాయి.ఫైనల్ మ్యాచ్‌కు బీసీ జేఏసీ జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహించినట్లు ఆమె తెలిపారు.జ్యోతిబా ఫూలే మరియు అంబేద్కర్ ఆశయాలకు గుర్తింపుగా జై యుగం కప్ పేరుతో ఈ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కనగర్తి సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి-కుమార్,ఉప సర్పంచ్ మచ్చ సాయి రాణికొలనూరు సర్పంచ్ పల్లె కనకయ్య,బీఆర్ఎస్ గ్రామ వైస్ ప్రెసిడెంట్ పిట్టల సదయ్య,మాజీ ఎంపీటీసీ చొప్పరి రాజయ్య,మాజీ సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మణ్,వార్డు మెంబర్లు కుమార్,అమర్ తో పాటు అసెంబ్లీ ఆర్గనైజర్ మాలిక్,సాతూరి అనిల్, బండా నిఖిల్,దొడ్డి అశోక్,పరికిపండ్ల రామ్,పెండెం కుమార్,గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో జాన్సన్ గ్లోబల్, కొరా విద్యాసంస్థల విజయదుందుభి



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 29(ది క్రైమ్ న్యూస్):** బుధవారం విడుదలైన తెలంగాణ పదో తరగతి 2026 ఫలితాలలో జాన్సన్ గ్లోబల్, కొరా విద్యాసంస్థలు తమ ప్రత్యేకతను చాటుకున్నాయి. ఈ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు 587, 581, 560 వంటి అత్యుత్తమ మార్కులతో పాటు వందశాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యాజమాన్యం ఘనంగా సన్మానించింది. విద్యార్థుల విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, నిరంతరం కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి సంస్థ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ యాజమాన్య బృందం సభ్యులు ఓటూరి మహాపాతరెడ్డి, మాహి పొందేరెడ్డి, వరప్రసాద్, రాంరెడ్డి, సంతోష్ రెడ్డి, సింహచలం, హరికృష్ణ విద్యార్థులను మనసారా దీవించారు.

## ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

- హమాలీ కూలీలను పెంచి నాణ్యమైన ధాన్యం సేకరణకు ఆదేశాలు
- ఉపాధి హామీ పనుల్లో కూలీలకు ఎండల నుంచి రక్షణ చర్యలు చేపట్టాలి
- గుండారం ఐకెపి సెంటర్, ఎన్.ఆర్.ఈజీ.ఎస్ (ఎస్సారెస్పీ కెనాల్) పనుల పరిశీలన - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో నాణ్యమైన ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. కమాన్‌పూర్ మండలంలోని గుండారం ఐకెపి సెంటర్‌ను, ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ధాన్యం సేకరణలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువ మంది హమాలీ కార్మికులను సమకూర్చి వేగవంతంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వేసవి తీవ్రత దృష్ట్యా రైతులకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ పనుల కింద చేపట్టిన ఎస్సారెస్పీ కెనాల్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, నీడ, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కాలిందిని,సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే లోడింగ్ చేయాలి

- ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలి
- వరి కొనుగోలు కేంద్రాల్లో హమాలీ కొరత లేకుండా చర్యలు - ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను 92 శాతానికి పూర్తి చేయాలి - వ్యవసాయ శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే లోడింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోలు పై వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో సమన్వయం చేసుకుంటూ నాణ్యత ప్రమాణాలు పూర్తి చేసిన ధాన్యాన్ని వెంటనే లారీల్లో లోడ్ చేయాలని ఆదేశించారు.వాతావరణంలో మార్పుల కారణంగా వర్షపాతం అవకాశాలు ఉన్నందున ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తూకం చేసి సురక్షితంగా నిల్వ చేయాలని తెలిపారు. పంట దిగుబడి అధికంగా ఉన్న ఈ సమయంలో రైతులకు అన్ని విధాలుగా సహకరించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రస్తుతం 80 శాతం పూర్తయిందని, దీన్ని తక్షణమే 92 శాతానికి పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు, ఏడీఏ, తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు, మహిళలకు అవగాహన సదస్సు



**నల్గొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కిశోర బాలికలు మరియు మహిళల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం కొత్తపల్లి గ్రామంలో ఈరోజు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప సర్పంచ్ గార్లపాటి గోవర్ధన్ గారు హాజరయ్యారు. అనుముల ప్రాజెక్ట్ ఏసీడీపీఓ సువర్ణ గారు మాట్లాడుతూ టీనేజ్ గర్భధారణ, పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, కౌమార దశ సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత వంటి ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 100 వినియోగం, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, మేనరిక వివాహాలు, అక్రమ దత్తత, డ్రగ్స్ వినియోగం, సోషల్ బుల్లీయింగ్ వల్ల కలిగే ప్రమాదాల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె. రమాదేవి, పంచాయతీ సెక్రటరీ రియాజ్, సీసీ సైదులు, సంఘబంధం లీడర్లు జయమ్మ, మంగమ్మ, ఏఎన్ఎం పార్వతి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు వజ్రమ్మ, గోవిందమ్మతో పాటు కిశోర బాలికలు, బాలురు మరియు మహిళలు పాల్గొన్నారు.

## గన్నీ సంచులు, రవాణా సౌకర్యాలు కల్పించాలి

- పాకాల మహిపాల్ రెడ్డి



**బెజ్జంకి, ఎప్రిల్29(ది క్రైం న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచుల కొరత లేకుండా చేసి ధాన్యం రవాణాకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులతో పాటు ధాన్యం రవాణాకు లారీలు లేక ధాన్యం నిల్వలతో ఇబ్బందులు ఎదురుకుంటూ ప్రభుత్వ సహకారం అందక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. మార్కెట్ డిఎం, అధికారులు తక్షణమే గన్నీ సంచులతో పాటు రవాణా సౌకర్యాన్ని కల్పించి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించేలా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని మహిపాల్ రెడ్డి ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పదవ తరగతి ఫలితాల్లో 'సిద్ధార్థ' ప్రభంజనం

## ● 100 శాతం ఉత్తీర్ణతతో జిల్లా టాపర్‌గా విశ్వక్సేన్

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 29(ది క్రైమ్ న్యూస్):** స్థానిక కరీంనగర్ సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో విజయదుందుభి మోగించారు. ఈ ఏడాది పరీక్షలకు హాజరైన 452 మంది విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, కె. విశ్వక్సేన్ 592 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచి సరికొత్త రికార్డు సృష్టించాడు. మెరిసిన సిద్ధార్థ ఆణిముత్యాలు, జిల్లా టాపర్: కె. విశ్వక్సేన్ (592 మార్కులు)31 మంది విద్యార్థులు, 570 కంటే ఎక్కువ మార్కులు,74 మంది విద్యార్థులు 560 కంటే ఎక్కువ మార్కులు,122 మంది విద్యార్థులు,550 కంటే ఎక్కువ మార్కులు సిద్ధార్థ 30 సంవత్సరాల ప్రస్థానంలో ప్రతి నలుగురు విద్యార్థులలో ఒకరు 550కి పైగా మార్కులు సాధించడం సంస్థ యొక్క విద్యా ప్రమాణాలకు నిదర్శనం. పదవ తరగతి ఫలితాల్లోనే కాకుండా ఐ.ఐ.టి, నీట్ విభాగాలలో కూడా సిద్ధార్థ విద్యార్థులు ముందంజలో ఉండడం విశేషం.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు



భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు, చదువు చెప్పిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి , డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి , ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.

# నారాయణ స్కూల్, వరంగల్, నక్కలగుట్ట 2025--26లో అద్భుత ఫలితాలు

**హన్మకొండ బ్యూరోచీఫ్:** నారాయణ స్కూల్, వరంగల్ ఓ ఎన్ సి ఎస్ , నక్కలగుట్ట, ఏసేస్సీ 2025--26 పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి మరోసారి తన అకాడెమిక్ ప్రతిభను నిరూపించింది. ఈ ఫలితాల ప్రకటన కార్యక్రమానికి వరంగల్ జోన్ డి జి ఎం రిజ్వానా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి.అలేఖ్య, విద్యార్థుల విజయాలు, వారి సాధించిన ప్రతిభ, మరియు భవిష్యత్తు విద్యా-వృత్తి అవకాశాలపై ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ఈ సంవత్సరం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి: 570 పైగా మార్కులు: 1 విద్యార్థి 560 పైగా మార్కులు: 7 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు: 11 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు: 21 మంది విద్యార్థులు క్లాస్ సగటు: 537 ప్రత్యేకంగా, గణితంలో 6 మంది విద్యార్థులు 100/100 మార్కులు సాధించడం ఈ ఫలితాల ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా, నారాయణ సంస్థలు రాష్ట్ర స్థాయిలో కూడా ఆధిపత్యాన్ని చాటాయి: 597 మార్కుల్లో: 7 మందిలో 4 మంది 595 మార్కుల్లో: 16 మందిలో 6 మంది (సుమారు 37%) 591 మార్కుల్లో: 92 మందిలో 30 మంది (సుమారు 32.6%) 590 మార్కుల్లో: 101 మందిలో 40 మంది (సుమారు 39.6%) 590 పైగా మార్కుల్లో: 341 మందిలో 116 మంది (సుమారు 34%) ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ వి.అలేఖ్య




మాట్లాడుతూ, "విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల విశ్వాసం కలిసి ఈ విజయానికి కారణం. భవిష్యత్తులో మరింత ఉన్నత ఫలితాల కోసం మేము కృషి చేస్తాము," అని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి. అలేఖ్య, అకాడెమిక్ డీన్ రాజశేఖర్, సంపత్ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సపోర్టివ్ స్టాఫ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది.

# ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన శ్రీచైతన్య బి-ఫార్మసీ విద్యార్థులు





**తిమ్మాపూర్, ఏప్రిల్29(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని శ్రీచైతన్య ఫార్మసీ కళాశాలలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో కళాశాల బి-ఫార్మసీ విద్యార్థులు 80మంది ఎంపికైనట్లు చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు.హైదరాబాదుకు చెందిన అంతర్జాతీయ ఫార్మా కంపెనీలైన భారత్ బయోటెక్,హెటిరో ఫార్మా ,ఎంఎస్ఎన్ ల్యాబొరేటరీ, సాయి లైఫ్ సైన్సెస్, అపోలో ఫార్మసీలో విద్యార్థులు ఎంపిక కాగా ఆయా కంపెనీల ప్రతినిధులు, కళాశాల చైర్మన్ నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రాంనర్సింహారెడ్డి, హెచ్ఓడిలు డా.రవీందర్ రెడ్డి,డా.చంద్రమౌళి, ఎ.దనుంజయ, డా.అప్పారావు, అధ్యాపక, ఇతర అధ్యాపక బృందాలతో పాటు తోటి విద్యార్థులంతా విద్యార్థులను అభినందించారు.

# రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు జరిమానాలు తప్పవు

## - మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక



**నల్గొండ ప్రతినిధి, ఏప్రిల్ 28 (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా మున్సిపాలిటీలో రోడ్లపై చెత్త వేస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకుం



టున్నారు. మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డుపై చెత్త వేయడంతో సంగీత మొబైల్స్ యజమానికి రూ.500 జరిమానా విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, వ్యాపారస్తులు మరియు గృహ యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లపై చెత్త వేయకూడదని హెచ్చరించారు. ప్రతి ఇంటి మరియు దుకాణాల వద్దకు మున్సిపల్ చెత్త వాహనాలు వస్తాయని, అవి వచ్చినప్పుడు మాత్రమే చెత్త ఇవ్వాలని సూచించారు. పట్టణ పరిశుభ్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలు ఉల్లంఘించిన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# జనగణనలో భాగంగా వివరాలను స్వయంగా నమోదు చేసుకున్న మంత్రి అడ్లూరి



**ధర్మపురి, ఏప్రిల్ 29, (ది క్రైమ్ న్యూస్):** జనగణన కార్యక్రమంలో భాగంగా పోర్టర్ లో స్వయంగా తన కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన 2026 కార్యక్రమంలో భాగంగా స్వీయ నమోదు చేసుకోవాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం రోజు ధర్మపురి మున్సిపల్ ఛార్జ్ ఆఫీసర్, కమిషనర్ యం. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వివరాలను జనగణన--2026 పోర్టల్‌లో స్వీయంగా నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టుతున్న జనగణన-2026లో ప్రతి ఒక్కరూ జనగణన ఆన్‌లైన్ పోర్టల్ డాట్ కామ్ లో తమ వివరాలను స్వీయంగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం నమోదు పూర్తయ్యాక లభించే ఐడి నంబర్‌ను జనగణన సమయంలో ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్‌కు అందజేస్తే, వారు దానిని ధృవీకరిస్తారని పేర్కొన్నారు. కావున ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని, జనగణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ సీనియర్ నాయకులు దేగావత్ జగన్ నాయక్



**నల్గొండ ప్రతినిధి, ఏప్రిల్ 28 (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర మండలం, పాల్తి తండా గ్రామపంచాయతీ పరిధిలోని తంగేళ్ల తండలో వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బాణావత్ పత్తి - లక్ష్మీ ఆహ్వానం మేరకు బీజేపీ సీనియర్ నాయకుడు దేగావత్ జగన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు సాయి కుమార్ - అనితలను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ బీజేపీ సీనియర్ నాయకులు బాణావత్ రతన్ లాల్, ఆర్ఎంపీ డాక్టర్ సేవ నాయక్, బాణావత్ దేవ్, బాణావత్ బాబు, బాణావత్ మోహన్, సాయి, అనిల్, రాజు, దత్తు, బాణావత్ జగన్ తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీజిఎంఆర్ఎస్ టాపర్‌గా మెరిసిన కుమ్మరి మేఘన మాధురి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్(టిజిఎంఆర్ఎస్) లో పదవ తరగతి (2025-26) పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు 570 సాధించి విద్యార్థిని కుమ్మరి మేఘన మాధురి పాఠశాల టాపర్‌గా నిలిచింది. అన్ని విషయాల్లో ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మేఘన మాధురిని అభినందిస్తూ, ఆమె కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే కారణమని మేఘన మాధురి పేర్కొంది. క్రమశిక్షణతో చదివితే ఎవరైనా మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించింది.

# పదవ తరగతి ఫలితాలు విడుదల

## - జిల్లాలో 97.70 శాతం ఉత్తీర్ణత నమోదు, రాష్ట్రస్థాయిలో 16వ స్థానం- జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో 2026 పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు జరిగిన ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాల్లో మొత్తం 7,488 మంది విద్యార్థులు (బాలురు 3674, బాలికలు 3814) హాజరుకాగా, వారిలో 7,316 మంది (బాలురు 3566, బాలికలు 3750) ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.జిల్లాలో 97.70 శాతం ఉత్తీర్ణత నమోదైందని, రాష్ట్ర స్థాయిలో పెద్దపల్లి జిల్లా 16వ స్థానాన్ని కైవసం చేసుకుందని ఆమె వెల్లడించారు.పదవ తరగతి ఫలితాల సాధనలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు, విషయ బోధన ఉపాధ్యాయులకు, పాఠశాల విద్యాశాఖ సిబ్బందికి జిల్లా విద్యాశాఖాధికారి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# పది ఫలితాల్లో అల్గునూర్ సిఓఈ విద్యార్థినిల ప్రతిభ




**తిమ్మాపూర్, ఎప్రిల్29 (దిక్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన పది ఫలితాల్లో 71మంది విద్యార్థులు 100శాతం మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు ప్రిన్సిపాల్ సిహచ్ మాధవి తెలిపారు.దాసరి అక్షిత 581 మొదటి స్థానం, పులగం నందిని 577రెండో స్థానం, చండేలా సమన్విత 576, దుర్గం సమన్విత 576 మూడవ స్థానంలో నిలవగా, 47మంది విద్యార్థులు 90 శాతం పైన,65మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించారు. బి.అక్షిత, శ్రీజ, నందిని, సంగీత, సమన్విత, ప్రహర్ష, వెన్నెల, అరుణ, ప్రజ్వల లెక్కల్లో, సమన్విత తెలుగులో, హిరణ్మయి ఆంగ్లంలో వందకు వంద మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. జోనల్ అధికారి ప్రత్యూష, పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థులందరినీ అభినందించారు.

# గాయత్రీ విద్యానికేతన్ ఘన విజయం పదో తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎస్ఎస్సి ఫలితాలలో స్థానిక పెద్దపల్లి పట్టణం లోని గాయత్రీ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి విశేష ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. బి. వీక్షిత్ 583 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందగా, నూర్ ఫాతిమా 582, పి. సుబీక్షన్ 581, బి. గీతిక 579, అమీమా తహ్రీన్ 578, జే. సాహితీ ప్రియ 575, జి. అశ్విత్ కౌండిన్య 575, ఎన్. హరిని 572, యు.చక్రిక 571, సిహెచ్.లయవర్ధిని 571 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు. గణితంలో ముగ్గురు విద్యార్థులు 100కు 100 మార్కులు సాధించగా, 25 మంది విద్యార్థులు 90కు పైగా మార్కులు పొందారు. అలాగే భూసారపు వీక్షిత్ తెలుగులో 100కు 100 మార్కులు సాధించడం పాఠశాలకు గర్వకారణమని సంస్థ చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ తెలిపారు.ఈ పరీక్షలకు హాజరైన మొత్తం 61 మంది విద్యార్థులు 61 మంది ఉత్తీర్ణత సాధించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. అదేవిధంగా 500 మార్కులకు పైగా 36 మంది విద్యార్థులు సాధించడం విశేషమని అన్నారు.ఈ విజయానికి కారణమైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంకతో పాటు ఉపాధ్యాయులు సృజన, గౌసియా, లింగేశ్వర్, రాజ్ కుమార్, సదానందం, సంయుక్త, మహేష్, రిజ్వాన్ విద్యార్థులను అభినందించారు.

# ఇందిరమ్మ ఇళ్లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**మానకొండూర్, ఎప్రిల్ 29(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంతో పాటు ముంజంపల్లి గ్రామాల్లో నిర్మాణాలు పూర్తైన ఇందిరమ్మ ఇళ్లను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ముంజంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, హౌసింగ్ ఏఈ కృష్ణ, జీపీవో సాగర్ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# తులసి నీళ్లు రోజూ తాగితే అమృతం తాగినట్లే..!

# అందం, ఆరోగ్యంతో పాటు బోలెడు ప్రయోజనాలు!

యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు నిండివున్న తులసి రోగనిరోధక వ్యవస్థను పునరుద్ధరించడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఈ వేడి సీజన్‌లో తులసి నీటిని తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల జీర్ణ సమస్యలు, కడుపునొప్పి, గ్యాస్, అసిడిటీ వంటి అసౌకర్యాల నుండి ఉపశమనం పొందవచ్చు. ఈ పానీయం శరీరాన్ని శుభ్రపరచడంలో, ఆరోగ్యకరమైన జీర్ణ ప్రక్రియను ప్రారంభించడంలో సహాయపడుతుంది. దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ లక్షణాలతో, తులసి నీరు దగ్గు, జలుబు లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యాన్ని సమర్థవంతంగా బలోపేతం చేస్తుంది. తులసి ఆకులు సహజమైన డిటాక్సిఫైయర్. ఉదయాన్నే పరగడుపున తులసి నీటిని తాగడం వల్ల డిటాక్సిఫికేషన్ జరుగుతుంది. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్, క్రిములు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ వ్యాధులు దూరంగా ఉంటాయి. తులసి నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు చర్మ పరిస్థితులకు చికిత్స చేయడానికి ఉపయోగపడతాయి. తులసి నీటిని తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. తులసి నీరు కార్టిసాల్ హార్మోన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది శరీరంలో ఒత్తిడిని కలిగించే ఒత్తిడి హార్మోన్ అని కూడా



పిలుస్తారు. తులసి నీటిని తాగడం వల్ల కార్టిసాల్ స్థాయిలు తగ్గుతాయి. అలాగే మీరు ఒత్తిడి లేకుండా ఉండేందుకు సహాయపడుతుంది.

## తెల్లగా ఉన్నాయ్ ఇవేం చేస్తాయిలే అనుకునేరు.. ఆ సమస్యలకు దివ్యౌషధం..



ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు.. ఎందుకంటే.. ఉల్లిపాయల్లో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే, ఉల్లిపాయను ఆరోగ్యానికి నిధిగా భావిస్తారు.. వాస్తవానికి ఉల్లిపాయలు లేకుండా ఏ కూరగాయల రుచి కూడా బాగుండదు.. సాధ్యమైనంత మేరకు ఉల్లి లేకుండా కూరనే వండరు.. అందుకే.. ఏదిఏమైనప్పటికీ.. ఇంట్లో ఉల్లి ఉండాల్సిందే.. ఇంకా ఉల్లిపాయను సలాడ్‌లో కూడా ఉపయోగిస్తారు. వాస్తవానికి అందరి ఇళ్లల్లో ఎర్ర ఉల్లిపాయను ఉపయోగిస్తుంటారు.. ఎర్ర ఉల్లిపాయల వలే తెల్ల ఉల్లిపాయల్లో కూడా ఎన్నో పోషకాలు దాగున్నాయి. తెల్ల ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకోండి.. తెల్ల ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు.. జీర్ణవ్యవస్థ బలపడుతుంది : తెల్ల ఉల్లిపాయ అనేక సమస్యలను దూరం చేస్తుంది. ఈ ఉల్లిపాయను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థను బలంగా ఉంచుతుంది. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని బలపరుస్తుంది. ఇది కాకుండా, ఉల్లిపాయలో ప్రీబయోటిక్ ఉంటుంది. ఇది పొట్టను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. జుట్టు సమస్యలు దూరం: తెల్ల ఉల్లిపాయ మీ జుట్టుకు చాలా మేలు చేస్తుంది. మీకు చుండ్రు సమస్య ఉంటే తెల్ల ఉల్లిపాయ రసాన్ని వినియోగించాలి. రసాన్ని తలపై అప్లై చేసి కొంత సేపటి తర్వాత తలను శుభ్రం చేసుకోవాలి. ఇంకా తెల్ల జుట్టు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు ప్రతిరోజూ తెల్ల ఉల్లిపాయలను తింటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. కొలెస్ట్రాల్ తగ్గుతుంది: తెల్ల ఉల్లిపాయలో చాలా పోషకాలు ఉన్నాయి. ఇవి మీ శరీరం నుంచి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడతాయి. మీకు కూడా చెడు కొలెస్ట్రాల్ సమస్య కూడా ఉంటే, మీరు ప్రతిరోజూ తెల్ల ఉల్లిపాయలను తినడం ప్రారంభించాలి. ఇది మీ కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. గుండెకు మేలు చేస్తుంది: తెల్ల ఉల్లిపాయను తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీలు ఉన్నాయి.. ఇది మీ రక్తపోటును పెరగకుండా చేస్తుంది.. ఇంకా రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది. అందువల్ల, మీకు గుండె సంబంధిత సమస్యలు ఉంటే, మీరు తెల్ల ఉల్లిపాయలను తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు.

## కేవలం రూ.20తో యూరిక్ యాసిడ్ సమస్య నుంచి బయటపడొచ్చు.. ఎలాగో తెలుసా?



శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయదు. దీంతో రకరకాల సమస్యలు మొదలవుతాయి. యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి వేళ్ల కీళ్లలో ఇరుక్కుపోయి తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయి. అంతేకాకుండా దీని వల్ల అనేక ఇతర సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో శరీరం నుంచి యూరిక్ యాసిడ్‌ను తొలగించడానికి కొన్ని ఆహార అలవాట్లు మార్చుకుంటే ఈ సమస్య నుంచి తేలికగా బయటపడొచ్చు. యూరిక్ యాసిడ్‌ను తగ్గించగల 5 ప్రభావవంతమైన హోమ్ రెమెడీస్ ఇవే.. ఉసిరికాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో ఇన్‌ఫ్లమేటరీని నివారించడమే కాకుండా, ఆక్సీకరణ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిని కూడా తగ్గిస్తుంది. కాబట్టి ప్రతి రోజూ కనీసం ఒక ఉసిరికాయను తినడం అలవాటు చేసుకోవాలి. ఎండిన కొత్తిమీర ఆకులు శరీరం నుంచి యూరిక్ యాసిడ్ స్ఫటికాలను తొలగించడంలో సహాయపడతాయి. కొత్తిమీర ఆకుల్లో యూరిక్ యాసిడ్ ను మూత్రంతో తొలగించే గుణాలు ఉంటాయి. యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగిన వ్యక్తులు కొత్తిమీర టీ లేదా కొత్తిమీర నీటిని తీసుకుంటే మంచిది. యూరిక్ యాసిడ్ స్ఫటికాలను తొలగించడంలో వేప ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది. వేపలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇది వాపును తగ్గిస్తుంది. అలాగే యూరిక్ యాసిడ్ సమస్యను నయం చేస్తుంది. వేప శరీరం మొత్తం నిర్విషీకరణలో కూడా బాగా పనిచేస్తుంది. రోజువారీ ఆహారంలో చేపలు తినడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గించుకోవచ్చు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. ఇవి మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడానికి కూడా సహాయపడుతుంది. దీని కారణంగా టాక్సిన్స్ తొలగిపోతాయి. ఫలితంగా యూరిక్ యాసిడ్ శరీరం నుంచి సులభంగా బయటికి పోతుంది. ఆయుర్వేదంలో కరక్కాయ (మైరోబాలన్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో నిర్విషీకరణ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని టాక్సిన్స్, యూరిక్ యాసిడ్‌లను సులువుగా బయటకు పంపుతుంది. మైరోబాలన్ తీసుకోవడం జీర్ణక్రియకు కూడా మంచిది. దీని సహాయంతో యూరిక్ యాసిడ్ సమస్య నుంచి తేలికగా బయటపడొచ్చు. అలాగే గట్ సమస్యలు కూడా నయమవుతాయి.

## టెన్త్ ఫలితాల్లో జిల్లా టాపర్‌గా ఆదర్శ ప్రభజనం

### రాష్ట్రస్థాయి మార్కులు 590తో సత్తా చాటిన మనోజ్ఞ..







**కాటారం, ఏప్రిల్ 29 (ది క్రైమ్ న్యూస్):** కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థిని అలిపిరెడ్డి మనోజ్ఞ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచింది. 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి భూపాల్ పల్లి జిల్లా టాపర్ గా నిలిచింది. అదేవిధంగా గౌతంకృష్ణ 582, ఆరాధ్య 577, సాయి చరణ్య 576, తనీష్ 576, యాష్నిక 575, చరణ్ 575, స్మిత 574, హర్షవి 573, మాధుర్య 570, 550 మార్కులకు పైగా 15 మంది, 500లకు పైగా మార్కులు 45 మంది, 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మనోజ్ఞ సాధించిన ఈ ఘనతతో పాఠశాలపై మరింత బాధ్యత పెరిగిందని పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత అభినందనలు తెలిపారు. క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో కష్టపడి ఈ ఫలితాన్ని సాధించినట్లు మనోజ్ఞ తెలిపింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కాటారం కూడలిలో బాణ సంచాలు పేల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు నిర్వహించారు,

## జిన్నారం మున్సిపాలిటీలో జనగణన-2027 శిక్షణ ముగింపు



**పటాన్చెరు, ఏప్రిల్ 29(ది క్రైమ్ న్యూస్):** జనగణన-2027 కార్యక్రమంలో భాగంగా జిన్నారం మున్సిపాలిటీలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మున్సిపల్ కమిషనర్ శ్రీ తిరుపతి సార్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 27, 28, 29 తేదీలలో నిర్వహించిన ఈ శిక్షణలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగణన నిర్వహణకు అవసరమైన విధానాలు, డేటా సేకరణ పద్ధతులు, బాధ్యతలు వంటి అంశాలపై వారికి వివరణాత్మకంగా శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న అనంతరం పాల్గొన్న సిబ్బందికి ఆర్డర్లు మరియు అవసరమైన సామగ్రిని కమిషనర్ అందజేశారు. జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులు సూచించారు.

## బాదం పప్పు నానబెట్టి తింటే మంచిదా?


చాలా మందికి రోజూ ఉదయాన్నే నానబెట్టిన బాదంపప్పు తినడం అలవాటు. అయితే బాదంపప్పు నానబెట్టి తింటే మంచిదా.. లేదంటే అలాగే పచ్చిగా తింటే మంచిదా అనే సందేహం కూడా చాలా మందిలో ఉంటుంది. బాదంపప్పు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. కానీ మీరు సరైన పద్ధతిలో తింటేనే ప్రయోజనాలు పొందవచ్చు. కాబట్టి బాదంపప్పును పచ్చిగా తినాలా? నానబెట్టి ఎలా తినాలా అనే విషయం ఇప్పుడు తెలుసుకుందాం.. బాదంలో విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా బాదంలో కాల్షియం, ఫాస్పరస్ కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి పోషకాలను అందిస్తాయి. బాదం పప్పును ఉదయాన్నే పరగడుపున తీసుకుంటే ప్రయోజనాలు పొందవచ్చు. అలాగే బాదంపప్పును స్నాక్‌గా కూడా తినవచ్చు. పచ్చి వాటి కంటే నానబెట్టిన బాదం శరీరానికి ఎక్కువ మేలు చేస్తుంది. కానీ బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు పెరగడానికి దారితీయవచ్చు. అందుకే వీటిని పరిమితంగా మాత్రమే తీసుకోవాలి.నట్ఎలర్జీ ఉన్నవారు వాటిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మర్చిపోకూడదు. ఎలర్జీ ఉన్న వారు వీటికి దూరంగా ఉండటం బెటర్.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం : రవికుమార్ యాదవ్



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, మండుతున్న ఎండల్లో దాహార్తిని తీర్చే ఈ చిన్న ప్రయత్నం ఎంతో గొప్ప సేవగా నిలుస్తుందని భాజాపా రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ అన్నారు. స్వర్గస్తులైన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, గంగారం గ్రామ వాసి అలిగేరి వెంకటేష్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని భాజాపా రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వెంకటేష్ తనయుడు అర్జున్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ తండ్రి పేరు మీద సమాజానికి ఉపయోగపడే విధంగా పేద ప్రజలకు సేవలు అందించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను నిలబెట్టేలా కృషి చేయాలని సూచించారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, విజయ్, శ్రీనివాస్ యాదవ్, బాలు, శ్రీకాంత్, కరణ్, బంటి, పరమేష్, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మన తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమైన విజయం



**హన్మకొండ (ది క్రైమ్ న్యూస్):** రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్, హన్మకొండలో శిక్షణ పొందుతున్న వెంకటేష్ అండర్--17 రెజ్లింగ్ జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో 48 కిలోల బరువు విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించి గొప్ప విజయాన్ని అందుకున్నాడు. ఈ విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుంచి జూనియర్ నేషనల్ స్థాయిలో సాధించిన మొట్టమొదటి బ్రాంజ్ మెడల్ కావడం ఒక చారిత్రాత్మక ఘట్టం. ఈ విజయానికి వెనుక కోచ్ మూడ్. జైపాల్ గారి కృషి ఎంతో విశేషమైనది. ఎన్ని అడ్డంకులు వచ్చినా వెనుకడుగు వేయకుండా, క్రీడాకారుల అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకొని నిరంతరం కృషి చేసి తెలంగాణ రాష్ట్రానికి ఈ చారిత్రాత్మక మెడల్ సాధించిపెట్టారు. అలాగే ఈ విజయానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, సహకారం ఎంతో ముఖ్యమైనది. తెలంగాణ ప్రభుత్వ సహకారం వలననే క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతూ రాష్ట్రానికి గౌరవం తీసుకువస్తున్నారు. ఈ గొప్ప విజయానికి వెంకటేష్, కోచ్ మూడ్. జైపాల్ నాయక్‌కి మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాము.

## చలివేంద్రం ద్వారా ప్రేమను పంచుదాం: జగదీశ్వర్ గౌడ్



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎండలు మండుతున్న ఈ కాలంలో దాహంతో అలమటించే ప్రతి ఒక్కరికీ చల్లని నీరు అందించడం గొప్ప సేవ అని, చలివేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా మనం కేవలం నీళ్లు మాత్రమే కాదు, మనసులోని ప్రేమ, దయను కూడా పంచుతున్నామని జగదీశ్వర్ గౌడ్‌అన్నారు. బుధవారం మాధాపూర్ డివిజన్ పరిధిలోని దీప్తి హిల్స్ ప్రాంతంలో మాధాపూర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. డాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజలకు ఉపశమనం కలిగించేలా నిలిచింది. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహం తీర్చడం ఎంతో గొప్ప సేవ అని పేర్కొన్నారు. చలివేంద్రం ద్వారా ప్రేమను పంచుతూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాన్ని ప్రారంభించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజద్, వెంకటేష్, పాస్టర్లు ఎడ్విన్, రాజు, డేవిడ్, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 35మంది ఇన్స్పెక్టర్లకు డిఎస్పీలుగా పదోన్నతి

**కరీంనగర్, ఎప్రిల్29 (ది క్రైం న్యూస్):** రాష్ట్రంలో పనిచేస్తున్న 35 మంది ఇన్స్పెక్టర్లకు డీఎస్పీలుగా పదోన్నతులు కల్పిస్తూ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో మల్టీ జోన్ -1 పరిధిలో పనిచేస్తున్న 20మంది, మల్టీ జోన్- 2 పరిధిలో పనిచేస్తున్న 15 మంది ఇన్స్పెక్టర్లకు డిఎస్పీ పదోన్నతి వరించింది.మల్టీ జోన్ వన్ పరిధిలో ఎస్. వెంకటేష్, కే. రవీందర్ సి విజయరాజ్, జి. వెంకటేశ్వర్లు బి. ప్రవీణ్, బి. శ్రీనివాస్, ఎం. వెంకట్ నరసయ్య, బి, బాలాజి, జి. మహేందర్ రెడ్డి, జి.సీతా రెడ్డి, సిహెచ్. రాజిరెడ్డి, ఆర్. నరేందర్, ఏ. రాజయ్య, బి. శ్రీనివాసరావు, ఏ. పెద్దన్న కుమార్, టి. స్వామి, టి. ప్రవీణ్ కుమార్, కే. పురుషోత్తం, ఎస్. రాజు, జి. సదన్ కుమార్ లకు పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో అవిసె గింజలు నానబెట్టిన నీరు తాగుతున్నారా..? ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



ఒక గ్లాసు నానబెట్టిన అవిసె గింజల నీటితో మీ రోజును ప్రారంభించడం వల్ల మీ శరీరంపై గొప్ప ప్రభావాలు ఉంటాయని మీకు తెలుసా ? ఇది ఉదయం టీ, కాఫీకి ప్రత్యామ్నాయం. అవిసె గింజలు కేలరీలు, పిండి పదార్థాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్, థయామిన్, రాగి, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, సెలీనియం, జింక్, విటమిన్ ,ఐరన్, ఫోలేట్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి పోషకాలకు గొప్ప మూలం. అవిసె గింజలు అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. కీళ్లనొప్పులు, ఉబ్బసం, క్యాన్సర్, రక్తనాళాల వ్యాధులు, అధిక రక్తపోటు, హార్మోన్ల అసమతుల్యత, హృదయ సంబంధ వ్యాధులు, డైవర్టిక్యులర్ వ్యాధి, మరెన్నో అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఖాళీ కడుపుతో నానబెట్టిన అవిసె గింజల నీరు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పీచుతో కూడిన అవిసె గింజలు నానబెట్టిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందడం తోపాటు జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మీ జీర్ణక్రియలో మీకు సమస్యలు ఉంటే ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం ప్రారంభించండి. ఇది పేగు సమస్యలను అధిగమించడంలో మీ శరీరానికి సహాయ పడుతుంది. అవిసె గింజలు భేదిమందుగా పనిచేస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి ఎందుకంటే వాటిలో ఫైబర్, లిగ్నాన్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. అదనంగా, ఇది అతిసారం, మలబద్ధకంతో సహా తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో సహాయపడుతుంది. నానబెట్టిన ఫ్లాక్స్ సీడ్ వాటర్ ఆరోగ్యకరమైన జుట్టును ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ , బి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ఏర్పడటాన్ని తగ్గించడం ద్వారా కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. అవిసె గింజలు చర్మాన్ని అవసరమైన పోషకాలతో నింపుతాయి. మీకు ప్రకాశవంతమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. వాటిలో మంచి కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రోటీన్, లిగ్నన్స్, అవసరమైన కొవ్వు ఆమ్లం ఉంటాయి. అదనంగా ఇది చర్మం చికాకును తగ్గించడంలో, మొటిమలు కలిగించే ఆండ్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది. హై బ్లడ్ షుగర్ లెవెల్స్ నిర్వహించడంలో సహాయపడుతుంది. డైటరీ ఫైబర్ అధికంగా ఉండే ఫ్లాక్స్ సీడ్స్ ఇన్సులిన్, బ్లడ్ షుగర్ లెవెల్స్ ను బ్యాలెన్స్ చేయడం ద్వారా మధుమేహాన్ని నివారించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఫ్లాక్స్ సీడ్స్ నీటిలో డైటరీ ఫైబర్‌లు సాధారణ ప్రేగు కదలికలు, మల విసర్జన, ప్లాస్మా టోటల్, కొలెస్ట్రాల్ తగ్గడం, మెరుగైన కొవ్వు విసర్జనను ప్రోత్సహిస్తుంది. ఇది కొలెస్ట్రాల్, అన్ని కొవ్వుల శోషణను తగ్గిస్తుంది. చివరికి తక్కువ కొలెస్ట్రాల్ ఏర్పడుతుంది. ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం వల్ల మీ కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే తగ్గుతాయి. క్యాన్సర్ రాకుండా సహాయ పడుతుంది. అవిసె గింజలు శరీరంలోని ఈస్ట్రోజెన్‌ల జీవక్రియను మార్చడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో సహాయపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. మీరు కొన్ని అదనపు పౌండ్లను కోల్పోవాలని ప్రయత్నిస్తున్నట్లయితే అవిసె గింజల నీరు మీ కోసం అద్భుతాలు చేస్తుంది. రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉంచితే కాస్త ఉబ్బి, ఉదయం తింటే కడుపు నిండుతుంది. మీరు వాటిని తిన్నప్పుడు మీరు మరింత సంతృప్తి చెందుతారు. ఫైబర్ అధికంగా కలిగి ఉన్న అవిసెగింజల నీటిని తాగటం వల్ల ఆకలిని



తగ్గించడంలో, బరువు తగ్గించడంలో సహాయపడతాయి.

# బెల్లం తింటే మీ శరీరంలో ఏమవుతుందో తెలుసా?

మీ రోజు వారి ఆహారంలో బెల్లం చేర్చుకోవడం మంచిదని వైద్యులు అంటున్నారు. బెల్లం పొటాషియం, మెగ్నీషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్‌లను కలిగి ఉంటుంది. ఇవి శరీరంలో ఫ్లూయిడ్ బ్యాలెన్స్ మెయింటెన్ చేయడం, శరీరాన్ని చల్లబరచడం, డీహైడ్రేషన్‌ను నివారించడంలో సహాయపడతాయి. బెల్లం ఒక అద్భుతమైన సహజ స్వీటెనర్. దీనిని చక్కెరకు బదులుగా ఉపయోగించవచ్చు. వాటి వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, పొటాషియం, కాల్షియం, జింక్, ఫాస్పరస్, కాపర్ మరియు మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. బెల్లం తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉండేందుకు, వేడి వాతావరణంలో శరీరాన్ని చల్లబరిచేందుకు మంచిదని వైద్యులు చెబుతున్నారు. క్యాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉండే బెల్లం తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యానికి కూడా మంచిది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి రోజూ కాస్త బెల్లం తినటం



మంచిది. ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉండే బెల్లం తినడం వల్ల ఐరన్ లోపాన్ని సరిచేసి రక్తహీనతను నివారించవచ్చు. బెల్లం తినడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది అన్నవాహిక, ఊపిరితిత్తులు, పేగులను శుభ్రపరచడానికి పనిచేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే బెల్లంను ఆహారంలో చేర్చుకోవడం కూడా రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బెల్లం కలిపిన గోరువెచ్చని నీళ్లలో పొటాషియం, సోడియం పుష్కలంగా ఉండటం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు తమ ఆహారంలో బెల్లం చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే పొటాషియం ఎలక్ట్రోలైట్‌ను బ్యాలెన్స్ చేస్తుంది. జీవక్రియ రేటును పెంచుతుంది. తద్వారా బరువు తగ్గుతారు. అంతేకాదు, వేసవిలో శరీరంలో నీటి శాతం తక్కువగా ఉండటం వల్ల కొంతమందికి మలబద్ధకం సమస్యగా మారుతుంది. బెల్లం మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. వేసవిలో తరచూగా బెల్లం కలిపిన నీటిని తాగటం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇందుకోసం ఒక పెద్ద గ్లాసు నీటిలో చిన్న బెల్లం ముక్కను వేసి కాస్త వేడిచేయాలి. బెల్లం కరిగిన తర్వాత, నీటిని వడకట్టాలి. నీరు చల్లారిన తర్వాత అందులో నిమ్మరసం కలుపుకుని తాగొచ్చు. ఎండలో అలసిపోయినప్పుడు ఈ నీళ్లను ఇంట్లోనే తయారు చేసుకుని తాగటం వల్ల శరీరానికి తక్షణ శక్తి సమకూరుతుంది.. బెల్లంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా ఎక్కువగా ఉంటుంది.

## ఏంటి షుగర్ ఉందని కొబ్బరినీళ్లు తాగడం లేదా..



ఎప్పుడైనా జ్వరం వచ్చినా.. నీరసంగా ఉన్నా కొబ్బరి నీళ్లు తాగితే మంచి రిలీఫ్ ఉంటుంది. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు చేసే మేలు అంతా ఇంతా కాదు. కోకోనట్ వాటర్‌లో చాలా ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయి. అవి శరీరాన్ని చల్లబరుస్తాయి. వేసవి తాపం నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా వేసవిలో కొబ్బరి నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్య నుంచి బయటపడవచ్చు. నిత్యం కొబ్బరినీళ్లు తాగితే ఎన్నో సమస్యలకు గుడ్ బై చెప్పొచ్చు. అదనంగా, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎనర్జీ లెవల్స్ కూడా తక్షణమే పెరుగుతాయి. లేత కొబ్బరి నీరు - అధిక రక్తపోటును తగ్గిస్తుంది: అధిక బీపీ ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగితే బీపీ త్వరగా అదుపులోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. లేత కొబ్బరి నీరు మధుమేహాన్ని నియంత్రించగలదు: మధుమేహం ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగకూడదని భావిస్తారు. కొబ్బరి నీళ్లలో నేచురల్ షుగర్ ఉంటుంది కాబట్టి మీరు ఎలాంటి సందేహం లేకుండా కొబ్బరి నీళ్లను తాగవచ్చు. మితంగా తాగితే.. షుగర్ అదుపులో ఉంటుంది. లేత కొబ్బరి నీరు ఒత్తిడిని తగ్గిస్తుంది: ఈ రోజుల్లో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక సమస్యలు, ఇంటి సమస్యలు, ఉద్యోగ సమస్యలు మొదలైన అనేక రకాల సమస్యలతో ఒత్తిడికి గురవుతున్నారు. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు. లేత కొబ్బరి నీరు కాలేయ ఆరోగ్యం: కొబ్బరి నీళ్లను క్రమం తప్పకుండా తాగడం కాలేయానికి చాలా మంచిది. ఇందులోని పోషకాలు కాలేయాన్ని రక్షిస్తాయి. కాలేయ కణాలు చనిపోకుండా నిరోధిస్తాయి. లేత కొబ్బరి నీరు నిత్య యవ్వనం: కొబ్బరి నీళ్లలో వివిధ పోషకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ సమస్యలను నివారించుకోవచ్చు. అంతేకాగ మీరు నిత్యం యవ్వనంగా కనిపిస్తారు. కొబ్బరి నీళ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి వృద్ధాప్యాన్ని నివారిస్తాయి. కొబ్బరి నీళ్లను తలకు పట్టించడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది!.

## గంజి నీరు తాగితే ఘనమైన లాభాలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే వేస్ట్ చేయరు..!

గంజి నీరు అధిక బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. గంజి నీరు మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి గంజి నీళ్లు తాగడం మేలు చేస్తుంది. గంజి నీళ్లలో ఎక్కువ మొత్తంలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇది శరీరంలోని కండరాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గంజి నీటిలో బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. విటమిన్ల లోపం రాకుండా చూసుకోవచ్చు. పిల్లలకు గంజి తాగిస్తే చాలా మంచిది. వారి ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పసిపిల్లలు పాలు సరిగ్గా తాగకపోతే వారికి కనీసం గంజి నీటిని అయినా తాగించాలి. దాంతో వారికి కావల్సిన ఆహారం అంది శక్తి లభిస్తుంది. పోషణ సరిగ్గా ఉంటుంది. విరేచనాలు అయిన వారు గంజి నీటిని తాగితే వెంటనే విరేచనాలు తగ్గుతాయి. విటమిన్లు, ఇతర యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్న గంజి నీరు చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. గంజిలో అల్లాంటన్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. మొటిమలను నివారిస్తాయి. అలాగే ఎమినో యాసిడ్స్ ఉండటం వల్ల..రంధ్రాలను క్లెన్స్ చేసి.. చర్మాన్ని బిగుతుగా మార్చి, కాంప్లెక్షన్ ని పెంచుతుంది. గంజి నీళ్లతో మీ ముఖాన్ని కడుక్కోవడం వల్ల మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకోవడంతోపాటు మొటిమలు రాకుండా ఉంటాయి. ఇది ముఖంపై ఉన్న నల్ల మచ్చలను పోగొట్టి, చర్మం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. బియ్యం కడిగిన నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే ముఖం కాంతివంతంగా తయారవుతుంది. అదేవిధంగా, గంజి నీరు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేశ సంరక్షణలో రైస్ వాటర్ ఉపయోగించేందుకు ఒక కప్పు గంజి నీటిలో 20 గ్రాముల మెంతులు అవసరం. రాత్రంతా గంజి నీటిలో మెంతులు నానబెట్టాలి. ఆ మర్నాడు ఉదయం మెంతులను వేరు చేసి గంజిని స్ప్రే బాటిల్ పోసుకుని జుట్టు మీద స్ప్రే చేసుకోవాలి. లేదంటే, ఆ గంజినీటిని మొత్తం తలకు పట్టేలా బాగా అప్లై చేసుకోవాలి. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. కేవలం గంజి నీటిని మాత్రమే తలకు అప్లై చేయడం వల్ల కూడా జుట్టు రాలడాన్ని నివారించవచ్చు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.



## నీళ్లను రోజూ అసలు ఎంత మోతాదులో తాగాలి..? నీళ్లను సరిగ్గా తాగితే కలిగే లాభాలు ఏమిటి..?



ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు తగిన పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతోపాటు రాత్రి పూట తగినన్ని గంటల పాటు నిద్రించాల్సి కూడా ఉంటుంది. అయితే ఇవన్నీ కాకుండా రోజూ తగినంత మోతాదులో నీళ్లను కూడా తాగాలి. అప్పుడే జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే రోజుకు అసలు ఎన్ని నీళ్లను తాగాలి..? అనే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలోనే ఇందుకు వైద్యులు సరైన సమాధానం చెబుతున్నారు. వారు ఏమంటున్నారంటే.. ఎవరైనా సరే తమ శరీర బరువును బట్టి రోజుకు నిర్దిష్టమైన మోతాదులో నీళ్లను తాగాల్సి ఉంటుందని సూచిస్తున్నారు.సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

## సంపూర్ణ ఆరోగ్యానికి పాలు, నెయ్యి, వెన్న ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసా?



మనలో చాలా మంది పాల ఉత్పత్తులు తినడానికి ఇష్టపడరు. కానీ చీజ్ తో పిజ్జా తినడానికి ఇష్టపడతాడు. పిజ్జాతో చీజ్ తినడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. కానీ రోజు వారీ ఆహారంలో పాలు, తక్కవ మొత్తంలో జున్ను వంటి పాల ఉత్పత్తులు తింటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. పాలు పోషకాల గని చాలామందికి తెలుసు. ఈ సూపర్ ఫుడ్ నుంచి జున్ను, పెరుగు, లస్సీ, నెయ్యి, వెన్న వంటి ఆహారాన్ని తయారు చేస్తారు. కానీ నెయ్యి-వెన్న, జున్ను ఎక్కువగా తినడం ప్రమాదకరం. అందుకే ఏ ఆహారం తింటే ఎలాంటి లాభాలు పొందుతారో తెలుసుకోవాలి. అప్పుడే ఆహారం సమతుల్యంగా ఉంటుంది. పాలు అధిక మొత్తంలో ప్రొటీన్లు, కాల్షియం, విటమిన్ బి12, విటమిన్ డి పాలలో ఉంటాయి. ఈ పానీయంలో ఫాస్ఫేట్, పొటాషియం కూడా ఉంటాయి. టీ, కాఫీలలో పాలు కలపడానికి బదులు.. పాలల్లో పసుపు పొడి కలుపుకుని తాగితే ప్రయోజనాలు పొందవచ్చు. తక్కువ కొవ్వు పాలు తాగేందుకు ప్రయత్నించాలి. చీజ్‌లో ప్రొటీన్, క్యాల్షియం ఉంటాయి. చీజ్‌లో విటమిన్ ఎ, బి12, జింక్ కూడా ఉన్నాయి. ఇంట్లో తయారుచేసిన పిజ్జా, పాస్తా, శాండ్‌విచ్‌లు వంటి ఆహారాలలో చీజ్ కలపవచ్చు. పెరుగు క్యాల్షియం, ప్రొటీన్‌లతో పాటు పెరుగులో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఈ ఆహారం పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పుల్లటి పెరుగు జీర్ణాశయంలోని మంచి బ్యాక్టీరియాను పెంచడానికి సహాయపడుతుంది. ఓట్స్, పండ్లను పుల్లని పెరుగుతో కలిపి తినవచ్చు. లేదా స్మూతీ తయారు చేసి తినవచ్చు. కానీ అందులో చక్కెర జోడించకూడదు. నెయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నెయ్యిలో అధిక మొత్తంలో కొవ్వు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెకు మేలు చేస్తాయి. ఆహారంలో కొద్ది మొత్తంలో నెయ్యి తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగవు. వెన్నజి వెన్నలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. సంతృప్త కొవ్వులు కూడా ఉంటాయి. కాబట్టి తక్కువ మోతాదులో వెన్న తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వంటల్లో వెన్న, నెయ్యిని ఉపయోగించవచ్చు. ఆహారంలో పాల ఉత్పత్తులను వినియోగించడం వల్ల కలిగే అదన ప్రయోజనాలు పాలు, పాల ఉత్పత్తులు ఎముకల ఆరోగ్యాన్ని నిర్మించడంలో సహాయపడతాయి. పాల ఉత్పత్తులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అవి బలమైన, దృఢమైన ఎముకలను నిర్మించడంలో సహాయపడతాయి. పండ్లు, కూరగాయలతో పాటు పాల ఉత్పత్తులను కూడా తప్పరిసరిగా తీసుకోవాలి. ఇది అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. పేగుల ఆరోగ్యానికి ప్రోబయోటిక్స్ అవసరం. పుల్లని పెరుగు నుంచి పోషకాహారం లభిస్తుంది. పుల్లటి పెరుగు తింటే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

## సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి

నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

# విశ్వజి



## నానబెట్టిన బాదం తింటే ఈ సమస్యలకు మంచి రిలీఫ్..!!

బాదం ఆరోగ్య పరంగా ఎన్నో ప్రయోజనాలు అందిస్తుంది. బాదంలో ఉండే పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. శక్తిని అందిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ ను నిరోధిస్తుంది. బాదంలో అనేక రకాలైన విటమిన్లు లభ్యం అవుతాయి. నానబెట్టిన బాదం తినటం ద్వారా మధుమేహం నియంత్రణతో పాటుగా రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఫలితంగా దీర్ఘకాలిక వ్యాధులకు ఉపశమనం కలుగుతుంది. అయితే, బాదం పరిమితంగానే తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. బాదం ఆరోగ్య పరంగా మేలు చేస్తుంది. బాదం ఎప్పుడూ నానబెట్టిన తర్వాత, ఖాళీ కడుపుతో తినాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సమయంలో నోటి లోపల చాలా ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. ఇది బాదంను జీర్ణం చేయడంలో, ప్రయోజనాన్ని పొందడంలో సహాయపడుతుంది. ఒక రోజులో 20 నుండి 30 గ్రాముల బాదం గింజలను తినవచ్చునని చెబుతున్నారు. బాదం పప్పు తినడం వల్ల ఫైబర్, ప్రోటీన్, విటమిన్ ఆరోగ్యకరమైన కొవ్వు, మెగ్నీషియం, మాంగనీస్, విటమిన్ 2, భాస్వరం, రాగి లభిస్తాయి. ఇవి మెదడు, కండరాలు, కడుపు మరియు గుండెకు ప్రయోజనకరంగా ఉంటాయి. బాదంలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి పనిచేస్తాయి. ఈ ఒత్తిడి కణాలను దెబ్బతీస్తుంది. దాదాపు అన్ని దీర్ఘకాలిక వ్యాధుల అభివృద్ధిలో పాత్ర పోషిస్తుంది. ఇది కొవ్వులో కరిగే విటమిన్, ఇది జుట్టు, చర్మం, కండరాలకు చాలా అవసరం. కణాల నిర్మాణానికి ఇది చాలా ముఖ్యమైనది. మధుమేహం నియంత్రించడానికి ఇది ఒక గొప్ప మార్గం. ఇందులో ఫైబర్ ఉంటుంది. రక్తంలో షుగర్ లెవల్స్ ఆకస్మికంగా పెరగకుండా నిరోధిస్తుంది. రక్తపోటును నియంత్రించే మెగ్నీషియం సైతం బాదంలో పుష్కలంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ బాదం కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అయితే, వైద్యులు నిర్దేశించిన మొత్తంలో నాన బెట్టిన బాదం తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## మొటిమలు మాయం

జిడ్డు చర్మం ఉన్నవారికి మొటిమలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రోజులో నాలుగైదుసార్లు చల్లటి నీటితో ముఖం శుభ్రం చేసుకుంటూ ఉండాలి. ఉదయం, సాయంత్రం రోజ్‌వాటర్‌తో ముఖం కడుక్కుంటే మొటిమల తీవ్రత తగ్గుతుంది. నూనె వంటకాలు మొటిమలకు కారణం అవుతాయి. రెగ్యులర్ డైట్‌లో నూనె శాతం తగ్గించాలి. సమతుల ఆహారం తీసుకోవాలి. నీళ్లు సమృద్ధిగా తాగాలి. రెగ్యులర్‌గా పండ్ల రసాలు తీసుకోవాలి. డిప్రెషన్‌లో ఉన్నవారికి సైతం మొటిమలు వచ్చే అవకాశం ఉందని పలు పరిశోధలు చెబుతున్నాయి. మానసికంగా సంతోషంగా ఉండాలి. సాలిసిలిక్ ఆయిల్, టీట్రీ ఆయిల్ కలిగిన ఫేస్‌వాష్‌లను ఉపయోగించడం వల్ల మొటిమలు తగ్గుముఖం పడతాయి. కలబంద జెల్‌తో కస్తూరి కలిపి ఫేస్‌ప్యాక్‌గా వేసుకున్నా మొటిమలను నియంత్రించవచ్చు.

## పెసల మొలకలతో ఇలా చేస్తే.. రెట్టింపు శక్తి, ఎన్నో లాభాలు...!!



ప్రతిరోజు పెసలును నానబెట్టుకుని మొలకలు చేసుకుని తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పెసరలో మెగ్నీషియం, పొటాషియం స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. పెసర పప్పుల్లో మన శరీరానికి అవసరమైన అమైనో ఆమ్లాలు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని న్యూట్రీషియన్లు చెబుతున్నారు. అంతేకాదు వీటిలో ప్రోటీయోలైటిక్ ఎంజైమ్స్ కూడా ఉంటాయి. అలసటను పోగొట్టేందుకు, మెరుగైన నిద్రకు పెసరపప్పు ఎంతగానో సహాయపడుతుంది. ఉదయం వేళ బ్రేక్ ఫాస్ట్ వేళ వీటిని తీసుకుంటే రెట్టింపు శక్తి ఇవ్వటంతో పాటుగా ఆరోగ్య పరంగా ఎన్నో ప్రయోజనాలు అందుతాయి. మొలకల్లో విటమిన్‌లు, మినరల్‌లు, ఫైబర్, మరియు ప్రోటీన్‌లు అధికంగా ఉంటాయి. వీటల్లో ముఖ్యంగా విటమిన్ కాంప్లెక్స్, మరియు విటమిన్ లాంటి పోషకాలు ఎక్కువగా లభిస్తాయి. మొలకలను తినడం ద్వారా జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. మొలకలు తేలికగా జీర్ణం అయ్యే ఆహారం కావడంతో, ఇబ్బంది లేకుండా జీర్ణమవుతాయి. మొలకల్లో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచి, మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. మొలకల్లో ప్రోటీన్ చాలా శాతం లభిస్తుంది, ప్రత్యేకంగా పప్పులు, శెనగలు వంటి వాటి మొలకల్లో అధికంగా ప్రోటీన్ ఉంటుంది. ఇది మాంసాహారాన్ని తగ్గించి, ప్రోటీన్ అవసరాలను తేలికగా తీర్చగలగడం వలన, ఇది శాకాహారులకు మంచి ఆహారంగా ఉపయోగపడుతుంది. మొలకలు తక్కువ క్యాలరీలు కలిగి ఉంటాయి, కానీ పోషకాలు ఎక్కువ. మొలకల్లో అధికంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. మొలకల్లో ఉండే విటమిన్ శరీరాన్ని వింత రోగాల నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. ఇవి శరీరంలో ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించి, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. మొలకల్లో ఫైబర్ మరియు పుట్టుమటుకులాంటి పోషకాలు అధికంగా ఉండటంతో, ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. ఫలితంగా, హృదయ సంబంధిత వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా, ఈ మొలకలు రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మరియు రక్తపోటు నియంత్రణలో సహాయపడతాయి. మొలకల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ కారణంగా, మొలకలు మధుమేహం ఉన్న వారికి చాలా మంచివి. వీటిని తరచుగా తీసుకోవడం ద్వారా బ్లడ్ షుగర్ లెవెల్స్ క్రమంలో ఉంటాయి. మొలకలు యాంటీ-క్యాన్సర్ లక్షణాలను కలిగి ఉంటాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

## ఏ చిన్న అనారోగ్యమైనా యాంటీ బయాటిక్స్ వాడుతున్నారా? ఎంత డేంజర్ అంటే

యాంటీబయాటిక్స్ .. ప్రస్తుతం మన సమాజంలో యాంటీబయాటిక్స్ వినియోగం విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో యాంటీబయాటిక్స్ దుర్వినియోగం అనేక అనారోగ్య సమస్యలకు, ఆరోగ్య ప్రమాదాలకు కారణంగా మారుతుంది. సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్ కొనుగోలు చేసి, వాటిని ఉపయోగించడం వల్ల వారిలో యాంటీబయాటిక్స్ రెసిస్టెన్స్ పెరుగుతుంది.

యాంటీ బయాటిక్స్ విపరీతమైన వాడకం.. ఆరోగ్య ముప్పు


ఇక గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేని ఆర్ఎంపీ వైద్యులు చిన్న చిన్న అనారోగ్యాలకు చాలా ఎక్కువ డోసేజ్ యాంటీ బయాటిక్స్ ఇస్తున్నారు. ఇది కూడా వారిలో యాంటీ బయాటిక్స్ రెసిస్టెన్స్ కు కారణం అవుతుంది. దీనివల్ల భవిష్యత్తులో యాంటీబయాటిక్స్ ఉపయోగిస్తే పనిచేయని పరిస్థితి చోటు చేసుకుంటుంది. ప్రజల ఆరోగ్యానికి పెరుగుతున్న అతిపెద్ద ఆందోళన.

యాంటీ బయాటిక్స్ రెసిస్టెన్స్ వస్తే కష్టం

యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ అనేది బాక్టీరియా మార్పులు చెందినప్పుడు, మందుల ప్రభావాలకు ఇమ్యూన్‌గా మారినప్పుడు జరుగుతుంది. దీనివల్ల ఇతరత్రా వ్యాధులు సంక్రమించిన చికిత్స చేయడం కష్టం అవుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు తక్కువగా ఉండటం వల్ల యాంటీబయాటిక్స్ తో సొంత వైద్యం చేసుకుంటున్నారు. ప్రజలు తరచుగా డాక్టర్‌ను సంప్రదించకుండా స్థానిక దుకాణాల నుండి ఈ మందులను కొనుగోలుచేసి వాడడం కారణంగా భవిష్యత్తులో అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది.

యాంటీ బయాటిక్స్ వల్ల మనకు తెలీకుండానే సైడ్ ఎఫెక్ట్స్

యాంటీ బయాటిక్స్ దుర్వినియోగం వ్యక్తులను మాత్రమే ప్రభావితం చేయదు, ఇది ప్రజా ఆరోగ్యానికి విస్తృతమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. మనకు తెలియకుండానే మన





శరీరంలో వివిధ సైడ్ ఎఫెక్ట్స్ కు యాంటీబయాటిక్స్ కారణమవుతున్నాయి. అందుకే యాంటీబయాటిక్స్ ఎక్కువగా ఉపయోగించడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. యాంటీబయాటిక్స్ వినియోగం వల్ల వచ్చే సమస్యలను క్లిష్టంగా మారిన తర్వాత పరిష్కరించడం కష్టమవుతుంది. అందుకే యాంటీబయాటిక్స్ వినియోగం పైన, విక్రయం పై కఠినమైన నియంత్రణలు అవసరం. వైద్యులు, రోగులకు యాంటీబయాటిక్స్ తగిన విధంగా ఉపయోగించకపోవడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన పెంచాలి. గ్రామీణ ప్రాంతాలలో నేరుగా యాంటీబయాటిక్స్ కొనుక్కునే విధానాన్ని నియంత్రించాలి. సాధ్యమైనంతవరకు ఆరోగ్య సమస్యలను నాచురల్ గానే తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి.

# మార్కెట్

## ఐపీవోకి ఆర్ఎస్‌బీ రిటైల్..

### రూ.1,500 కోట్ల నిధుల సేకరణలో సంస్థ

హైదరాబాద్ : ఆర్ఎస్ బ్రదర్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ పేర్లతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న ఆర్ఎస్‌బీ రిటైల్ ఇండియా లిమిటెడ్..స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నది. ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తుచేసుకున్నది కూడా. ఈ ఐపీవో ద్వారా రూ.1,500 కోట్ల వరకు నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో తాజా ఈక్విటీలను జారీ చేయడంతో రూ.500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో ప్రమోటర్లకు చెందిన 2.98 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టింది. ఇలా సేకరించిన నిధుల్లో రూ.275 కోట్లను రుణాల చెల్లింపుల కోసం, మరో రూ.118 కోట్లను నూతన స్టోర్లను ఏర్పాటు చేయడానికి వినియోగించనున్నది. ప్రస్తుతం సంస్థకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో 22 నగరాల్లో 73 స్టోర్లను నిర్వహిస్తున్నది. సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఆర్ఎస్ బ్రదర్స్, కాంచీపురం నారాయణి సిల్క్స్, డీఏ రాయల్, వాల్యూ జోన్ హైపర్ మార్ట్ పేర్లతో అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2,694 కోట్ల ఆదాయంపై రూ.104.4 కోట్ల నికర లాభాన్ని గడించింది. దేశీయ రిటైల్ రంగం అంచనాలకుమించి రాణిస్తున్నదని, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.92.6 లక్షల కోట్లుగా నమోదైంది. దీంట్లో దుస్తులు, యాక్సెసీరిస్ రూ.6.90 లక్షల కోట్లుగా ఉన్నది.




## ఫాస్టాగ్ వార్షిక పాస్.. తొలిరోజు 1.4 లక్షల మంది కొనుగోలు

స్వాతంత్ర్య దినోత్సవం నుంచి దేశంలో ఫాస్టాగ్ టోల్ చెల్లింపు విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తరచూ ప్రయాణించే వారికి మరింత సులభ, చౌక హైవే ప్రయాణాన్ని కల్పించేందుకు కొత్తగా ఫాస్టాగ్ వార్షిక పాసును నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఏఐ) అందుబాటులోకి తెచ్చింది. ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్ల కోసం ప్రవేశపెట్టిన రూ.3,000 వార్షిక హైవే టోల్ పాసు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలోని సుమారు 1,150 టోల్ ప్లాజాల్లో %ఖీూుఋుస్త్ర% వార్షిక పాస్ సౌకర్యాన్ని ఎన్‌హెచ్ఏఐ విజయవంతంగా అమలు చేసింది. తొలి రోజు సాయంత్రం 7 గంటల వరకు దాదాపు 1.4 లక్షల మంది వినియోగదారులు వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకున్నట్లు ఎన్‌హెచ్ఏఐ వెల్లడించింది. అదేవిధంగా టోల్ ప్లాజాల్లో దాదాపు 1.39 లక్షల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ వార్షిక పాస్ తీసుకున్న వినియోగదారులు ఎస్ఎమ్ఎస్ ద్వారా జీరో టోల్ మెసేజ్ అందుకుంటున్నట్లు ఎన్‌హెచ్ఏఐ వివరించింది.




ఎవరికి వర్తిస్తుంది?

ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే ఈ వార్షిక ఫాస్టాగ్ పాస్ వర్తిస్తుంది. ఎన్‌హెచ్ఏఐ నిర్వహించే జాతీయ హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపైన టోల్ చార్జీలు చెల్లించేందుకు ఒకేసారి డబ్బు చెల్లించి ఫాస్టాగ్ వార్షిక పాసును తీసుకోవచ్చు. ఈ పథకం కింద వాహన యజమానులు ఒకేసారి రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. ఏడాదిపాటు ఎన్‌హెచ్ఏఐ నిర్దేశించిన జాతీయ రహదారుల్లో 200 వరకు టోల్ ప్లాజాలను దాటవచ్చు. ఒకవేళ గరిష్ఠ పరిమితి (200 టోల్ క్రాసింగ్‌లు) ఏడాదిలోపలే ముగిసిపోతే ఆటోమేటిక్‌గా సాధారణ విధానంలోకి ఫాస్టాగ్ మారిపోయి డబ్బు చెల్లించి టోల్ దాటవలసి ఉంటుంది.

పాసు ఎలా కొనాలి?

వార్షిక ఫాస్టాగ్ పాసు కొనేందుకు వాహనదారులు తమ వాహన నంబరు, ఫాస్టాగ్ ఐడీ ఉపయోగించి రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్ఏఐ/ఎంఓఆర్‌టీహెచ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. తమ ఫాస్టాగ్ యాక్టివ్‌గా, సక్రమంగా ఇన్‌స్టాల్ అయి ఉందో లేదో ధ్రువీకరించుకోవాలి. యూపీఐ, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 3,000 చెల్లించాలి. ఆగస్టు 15న పాసు యాక్టివేట్ అవుతుంది. యూజర్లకు ఎస్ఎంఎస్ ద్వారా కన్ఫర్మేషన్ మెసేజ్ అందుతుంది. ఫాస్టాగ్ వార్షిక పాసు ఇతరులకు బదిలీ కాదు. రిజిస్టర్డ్ వాహనానికి మాత్రమే పనిచేస్తుంది. అంతేగాక ఈ పాస్‌ను ఒకసారి కొనుగోలు చేస్తే మళ్లీ డబ్బు వాపసు వచ్చే అవకాశం ఉండదు. పాసు ఆటోమేటిక్‌గా రెన్యూ కాదు. దాని గడువు తీరిన తర్వాత మళ్లీ కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

# తిరుపతికి తగ్గిన విమాన ప్రయాణాలు

## విమాన ధరలతో ప్రయాణజకులక వెనకడుగు

## భక్తులు తగ్గడంతో శ్రీవారి టిక్కెట్లపై ప్రభావం

తిరుపతి,ఏప్రిల్29 : విమాన ప్రయాణ ధరలు తిరుమల భక్తులపై పడింది. గల్ఫ్ యుద్ధంతో భారీగా పెరిగిన విమాన ధరల కారణంగా తిరుపతికి వచ్చే విమాన ప్రయాణికుల సంఖ్య భారీగా తగ్గింది. దీంతో ఈ ప్రభావం శ్రీవారి టిక్కెట్లపైనా పడింది. తిరుపతి విమానాశ్రయంలో ఒకటిన్నర నెలలుగా శ్రీవారి ట్రస్టు దాతలకు జారీ చేసే టికెట్లు మిగిలిపోతున్నాయి. రోజూ 40 శాతానికిపైనే టికెట్లు జారీ చేయకుండానే కౌంటర్‌ను మూసివేయాల్సి వస్తోంది. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం టీటీడీ రోజూ ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ ద్వారా 800, విమానాశ్రయంలో 200 చొప్పున శ్రీవాణి టికెట్లను జారీ చేస్తోంది. ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ ద్వారా ఉదయం తొమ్మిది గంటలకు విడుదల చేసే 800 టికెట్ల కోటా క్షణాల్లో పూర్తవుతుంటే విమానాశ్రయంలో జారీ చేసే 200 టికెట్లలో సగానికిపైగానే మిగిలిపోతున్నాయి. గతంలో రోజూ ఉదయం ఏడు గంటల నుంచి హైదరాబాదు నుంచి తిరుపతికి ఐదు విమాన సర్వీసులు నడిచేవి. ఈక్రమంలో మధ్యాహ్నం 11 గంటలకే 200 టికెట్ల కోటా విక్రయాలు పూర్తయ్యేవి. ఇటీవల యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్ ధరలు భారీగా పెరిగాయి. విమాన టికెట్ల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇందులో భాగంగానే ప్రయాణికుల రాకపోకలు చాలావరకు తగ్గిపోయిన క్రమంలో హైదరాబాద్ నుంచి వచ్చే కొన్ని విమాన సర్వీసులను రద్దు చేశారు. సాధారణంగా శ్రీవాణి టికెట్లు కలిగిన భక్తులకు అదేరోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి దర్శనం కల్పిస్తారు. ఈక్రమంలో రెండు గంటల ముందు అంటే మధ్యాహ్నం రెండు గంటలకు విమానాశ్రయంలోని కౌంటర్‌ను మూసివేస్తున్న క్రమంలో రోజూ 50 నుంచి 100 టికెట్లు మిగిలిపోతున్నాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి 22వ తేదీ వరకు పరిశీలిస్తే 4,400 టికెట్లు అందుబాటులో ఉంచితే 2,980 విక్రయం కాగా, 1420 మిగిలిపోయాయి. తాజాగా మంగళవారం కూడా 90 టికెట్లు విక్రయం కాగా, 110 టికెట్లు మిగిలిపోయాయి. మామూలుగానే శ్రీవాణి టికెట్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఈక్రమంలో మిగిలిన టికెట్లను ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ ద్వారా కేటాయిస్తే మిగిలిన భక్తులు వినియోగించుకుంటారని, లేదా తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు విపరీతమైన ఒత్తిడి నెలకొంటున్న సమయంలో సిఫార్సులపై కేటాయించినా ఈ టికెట్లు వృథా కావనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆస్తికోసం కన్నకూతురు ఘాతుకం

## తల్లిదండ్రులు ఉంటున్న ఇంటికి నిప్పు

## ప్రమాదం నుంచి బయటపడ్డ దంపతులు

పల్నాడు,ఏప్రిల్29 : చిలకలూరిపేటలోని గుర్రాల చావిడి ప్రాంతంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఆస్తి కోసం కూతురు కన్నతల్లిదండ్రుల ఇంటికే నిప్పు పెట్టింది. వారు చనిపోవాలని చూసింది. అదృష్టవశాత్తు వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఆస్తి వివాదం కారణంగా తల్లిదండ్రులపై కూతురు కర్కశంగా వ్యవహరించింది. కన్న తల్లిదండ్రులను కూతురు చంపాలని చూడటం చర్చనీయాంశంగా మారింది. చిలకలూరిపేటకు చెందిన తల్లిదండ్రులు, కూతురికి మధ్య ఆస్తి విషయాల్లో తరచూ గొడవలు జరుతున్నాయి. ఆస్తిని ఇచ్చేందుకు తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో కోపం పెంచుకున్న కూతురు.. వారి ప్రాణాలు తీయడానికి సిద్ధమైంది. గత రాత్రి తల్లిదండ్రులు ఉంటున్న ఇంటికి కూతురు నిప్పు పెట్టింది. మంటలను గుర్తించిన తల్లిదండ్రులు సకాలంలో ఇంటి నుంచి బయటకు వచ్చేయడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. మంటలు వ్యాపించడంతో ఇంట్లోని ఫర్నిచర్, ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కూతురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులు ఉంటున్న ఇంటికి కూతురు నిప్పు పెట్టిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది.

# లోకేశ్‌కు పలువురు నేతల అభినందనలు

అమరావతి,ఏప్రిల్29 : తెలుగుదేశం పార్టీలో మరో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి నారా లోకేశ్‌ను పలువురు నేతలు కలిసి అభినందనలు తెలిపారు. పార్టీ కేంద్ర కార్యాలయంలోని తన ఛాంబర్‌లో లోకేశ్‌ను మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయి నాయకులు కలిసి శుభాకాంక్షలు చెప్పారు. కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్ పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు నడిపించాలని నేతలు ఆకాంక్షించారు. అంతకుముందు.. ఎంపీ, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి నారా లోకేశ్ సమక్షంలో కేక్ కట్ చేశారు. శ్రీకృష్ణదేవరాయలకు లోకేశ్ కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# డిజిటల్ అరెస్ట్ మోసాలపై జాగ్రత్త

## వీడియో షేర్ చేసిన మంత్రి పెమ్మసాని

అమరావతి,ఏప్రిల్29 : డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. పోలీసు అధికారులుగా నటిస్తూ, సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి డబ్బులు వసూలు చేస్తారని తెలిపారు. ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఇలాంటి నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఒక వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. 'డిజిటల్ అరెస్ట్ మోసాలతో జాగ్రత్త!. ఇటీవలి కాలంలో సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరుతో కొత్త రకం మోసాలకు పాల్పడుతున్నారు. పోలీసు అధికారులు లేదా ప్రభుత్వ ప్రతినిధులుగా నటిస్తూ వీడియో కాల్స్ ద్వారా ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అజ్ఞాత కాల్స్, సందేహాస్పద లింకులు, ఓటీపీలు ఎప్పటికీ షేర్ చేయకండి. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించండి లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి. స్మార్ట్‌గా ఉండండి, సురక్షితంగా ఉండండి. ఒక్క క్లిక్ మీ భవిష్యత్తును మార్చొచ్చు.

# సముద్ర వనరుల ద్వారా స్థానిక సముదాయాలకు లాభాలు

## మత్స్య సంపదలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం

## అక్రమ వేటపై కట్టడికి కఠిన చర్యలు

## జీవవైవిధ్య చట్టం అమలు ద్వారా మత్స్యకారులు, రైతులకు లెవీ

## ఏపీఎస్‌బీబీ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్



విజయవాడ,ఏప్రిల్ 29 : బయోడైవర్సిటీ చట్టం లోని యాక్సెస్ అండ్ బెనిఫిట్ షేరింగ్ విధానం ద్వారా ప్రకృతి వనరుల వినియోగం వల్ల వచ్చే లాభాలను స్థానిక ప్రజలకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని ఏపీఎస్‌బీబీ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. యాక్సెస్ అండ్ బెనిఫిట్ షేరింగ్ వల్ల చేపల ధరలు ఏమాత్రం పెరిగే అవకాశం లేదన్నారు. చెన్నై లోని నేషనల్ బయోడైవర్సిటి అథారిటీ , అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బయో డైవర్సిటి బోర్డు సంయుక్తంగా, సముద్ర జీవ వైవిధ్య వనరుల వినియోగంలో యాక్సెస్ అండ్ బెనిఫిట్ షేరింగ్ విధానంపై ప్రత్యేక వర్క్ షాపు ను స్థానిక మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో బుధవారం ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్, సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఎర్రచందనం విక్రయాల ద్వారా రైతులకు 5శాతం లాభం అందజేస్తూ, గత మూడు నెలల్లో సుమారు 7 కోట్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఇదే విధానాన్ని సముద్ర సంపదపై కూడా అమలు చేసి, మత్స్యకారులకు ప్రయోజనాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 2025లో సముద్ర సంపద విలువ 4,155 కోట్లకు చేరిందని, ప్రాసెసింగ్ తర్వాత అది మరింత దాదాపు రూ. 9 వేల కోట్లకు పైగా పెరుగుతుందని తెలిపారు. ఎగుమతిదారుల టర్నోవర్ ఆధారంగా 0.2 శాతం నుంచి 0.6శాతం వరకు ఏబీఎస్ రుసుము వసూలు చేసి, ఆ నిధులను మత్స్యకారుల సంక్షేమానికి వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 13,000 బయోడైవర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీలను బలోపేతం చేసి, ఈ నిధులను జెట్టీలు, ఇన్సూరెన్స్ మరియు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు తెలిపారు. సముద్ర జీవవైవిధ్య సంరక్షణతో పాటు మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయం సాధన ఈ విధానం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. సముద్ర వనరులను పరిశోధనలు, ఔషధ తయారీ , ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాల్లో వినియోగించే సంస్థలు పొందే లాభాల్లో కొంత భాగం స్థానిక సముదాయాలకు చేరేలా చూడటం ఏబీఎస్ విధానం ప్రధాన లక్ష్యమని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు పంపిణీ చేసిన ?145 కోట్ల ఏబీఎస్ నిధుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక్కటే ?97 కోట్లను పొందడం గర్వకారణమని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ఈ నిధుల్లో ఎక్కువ భాగం ఎర్రచందనం మరియు వ్యవసాయ రంగం ద్వారా లభిస్తున్నాయని, భవిష్యత్తులో సముద్ర వనరుల ద్వారా కూడా స్థానిక బయోడైవర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీలకు మరింత లాభం చేకూర్చేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నేషనల్ బయోడైవర్సిటి అథారిటీ చైర్మన్ వీరేంద్ర తివారి మాట్లాడుతూ... సముద్ర వనరుల వినియోగంలో యాక్సెస్ అండ్ బెనిఫిట్ షేరింగ్ విధానం కీలకమని తెలిపారు. ఈ దిశగా 2025లో 'అక్వాటిక్ జెనెటిక్ ఎక్స్‌పర్ట్ కమిటీ'ను ఏర్పాటు చేసి, దేశవ్యాప్తంగా తీరప్రాంతాల్లో లభించే చేపల జాతుల సమగ్ర జాబితాను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ జాబితా ఆధారంగా ఎగుమతిదారుల టర్నోవర్ లేదా ఉత్పత్తుల విలువను బట్టి ఏబీఎస్ నిధులను వసూలు చేసి, తీరప్రాంత మత్స్యకారులకు అందజేయనున్నట్లు వివరించారు. కొల్లేరు సరస్సు జీవవైవిధ్య పరిరక్షణపై ప్రభుత్వం దృష్టి సారించిందని, కాంటూర్ పరిమితులు, స్థానికుల జీవనోపాధిని సమతుల్యంగా కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ స్థానిక ప్రజల జీవనోపాధిని రక్షించడం ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ?పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి. కృష్ణయ్య మాట్లాడుతూ... సముద్ర కాలుష్య నియంత్రణతో పాటు మత్స్యకారుల జీవనోపాధి బలోపేతం అవసరమన్నారు. తీరప్రాంతాల్లో పారిశ్రామిక వ్యర్థాలు, పట్టణ మురుగునీరు సముద్రంలో కలవడం వల్ల చేపల నిల్వలు గణనీయంగా తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న వలలు, బాటమ్ ట్రాలింగ్ వంటి అశాస్త్రీయ పద్ధతులు సముద్ర వనరులకు నష్టం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. మత్స్యకారులపై వేట ఒత్తిడిని తగ్గించేందుకు మెరికల్చర్, చేపల అనుబంధ ఉత్పత్తుల తయారీలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కు 1053 కిలోమీటర్ల సుదీర్ఘ తీరరేఖ, 350 ల్యాండింగ్ సెంటర్లు మరియు 555 తీరప్రాంత గ్రామాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 8 లక్షల సముద్ర తీరప్రాంత ప్రజలు, 20 లక్షల అంతర్భాగ మత్స్యకారులు జీవనోపాధి పొందుతున్నారని వివరించారు. 2025-26లో దేశ సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో రాష్ట్రం 38శాతం వాటా సాధించిందని తెలిపారు. భారీ ట్రాలర్ల ద్వారా జరిగే విధ్వంసకర చేపల వేట చిన్న మత్స్యకారులకు ఇబ్బందిగా మారిందని, దీనిని అరికట్టేందుకు మత్స్యశాఖ, అటవీశాఖ, మెరైన్ పోలీసులతో కలిసి నిఘా కమిటీలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు బి.మల్లికార్జునరావు, ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కు చెందిన సీసీఎస్ నాగేశ్వరరావు, బయోడైవర్సిటీ చెందిన నిపుణులు తదితరులు హాజరయ్యారు.

# తెలుగుదేశం కార్యవర్గ ప్రమాణ కార్యక్రమం

## పాతకొత్తల కలయికతో పలువురికి పదవులు

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన లోకేశ్

అమరావతి,ఏప్రిల్29 : తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించారు. పార్టీ అధినాయకత్వం పాత, కొత్త నాయకుల కలయికతో కమిటీలను ఏర్పాటు చేయడం ప్రత్యేకతగా నిలిచింది. టీడీపీ చరిత్రలో తొలిసారిగా మండల, క్లస్టర్ స్థాయి నేతలకు కూడా పొలిట్ బ్యూరోలో చోటు కల్పించడం విశేషంగా మారింది. 'కార్యకర్తే అధినేత' అనే నినాదాన్ని నిజం చేస్తూ, కష్టపడి పని చేసిన నాయకులకు కమిటీల్లో ప్రాధాన్యం ఇచ్చారు. 44 ఏళ్ల పార్టీ చరిత్రలో కూడా కొత్త ఉత్సాహం కనిపించేలా టీడీపీ హైకమాండ్ కమిటీలను నియమించింది. సీనియర్ నాయకుల అనుభవాన్ని, జూనియర్ నాయకుల దూకుడును సమపాళ్లలో కలిపి కమిటీలను రూపొందించారు. ఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే మంగళగిరి క్లస్టర్ ఇన్ఛార్జ్ గుత్తికొండ ధనుంజయ్, గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి కూడా హైలెట్‌గా నిలిచారు. గతంలో సోషల్ మీడియాలో చురుకుగా పని చేసిన పలువురికి కూడా కొత్త కమిటీల్లో అవకాశం ఇవ్వడం గమనార్హం. ఎన్టీఆర్, చంద్రబాబు అధ్యక్షులుగా ఉన్న కాలంలోలాగే, ఈసారి కూడా సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి కీలక బాధ్యతల్లో కొనసాగు తున్నారు. ఈ కొత్త కార్యవర్గంతో టీడీపీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# విమర్శించడం తప్ప కాంగ్రెస్‌కు ప్రజలకు పనులు చేయడం గుర్తుకుందా లేదా.

## మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి.



ధర్మపురి,ఎప్రిల్29, (దిక్రైమ్‌న్యూస్) : రాష్ట్రంలో అధికారశీలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ప్రతిపక్ష నాయకులను విమర్శించడం తప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలకు పనులు చేయడం గుర్తుకుందా లేదా అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ లో మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా నియోజకవర్గం లో బిఅరెస్ నాయకులను విమర్శించడం తప్ప మీరు ప్రజలకు చేసింది ఏమి లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కెసిఆర్ తిట్టడం ఒకెత్తు అయితే నియోజకవర్గ నాయకులు మాజీ మంత్రులను తిట్టడం పనిగా పెట్టుకున్నారని శ్రీకాంత్ రెడ్డి ఎద్దేవాచేశారు. ధర్మపురి నియోజకవర్గ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని విమర్శించడం సరికాదు అని మీకు చేతనైతే ప్రజలకు మీరిచ్చిన హామీలను నేరవేర్చి చూపించాలని పేర్కొన్నారు. ప్రజలు అధికారం కట్టబెట్టింది వారి సమస్యలు తీర్చదానికి కానీ ఉరికే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను తిడితే ఏం రాదు అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలుసుకోవాలని సూచించారు. అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా మాటల మాట్లాడడం తప్ప పనులు ఏం చేయలేదని స్థానిక లక్ష్మీ నరసింహస్వామి ఆలయంకి సంబంధించిన ప్రతి పాధనలు మా బిఅరెస్ ప్రభుత్వం ఉండగానే చేయడం జరిగిందని కలెక్టర్ ఆఫీసులో వాటికి సంబంధించిన ఫైల్స్ ఉన్నవని అది తెలుసుకుంటే బాగుంటుందని అన్నారు. వచ్చే సంవత్సరం గోదావరి పుష్కరాలు ఉన్నవని తెలిసి కూడా ఇప్పటికీ ఒక్క పని కూడా మొదలు పెట్టలేదని, ఇంకా నిధులు తీసుకురాలేదని, ఒక సంవత్సరంలో గుడికి సంబంధించిన పనులు ఎలా పూర్తి చేస్తారు అని ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. మా బిఅరెస్ ప్రభుత్వంలో గోదావరి నది పుష్కరాల సందర్భంగా తెలంగాణ లో ఎక్కడలేని విధంగా 600 మీటర్ల పుష్కర ఘాటు నిర్మించడం జరిగిందని, దమ్మన్నపేట రోడ్ పనులు అలానే నిచిపోయి దాదాపు 10 గ్రామాల ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురౌ తున్నా మీకు మాత్రం కనిపించట్లేదని ఎద్దేవా చేశారు. ధర్మపురి లోని సివిల్ హాస్పిటల్ రోడ్ పనులు అదే విధంగా నిలిచిపోయాయని, మాతా శిశు హాస్పిటల్ 8 కోట్ల రూపాయలు పెట్టి మా ప్రభుత్వం ఉన్నప్పుడు నిర్మాణం పూర్తి చేస్తే దాన్ని మీరు ఇప్పటికి వైద్యులను, స్టాఫ్ ను రిక్రూట్ చేయక నిరుపయోగంగా ఉంచారని అది మీ పరిపాలన కు నిదర్శనం కాదా అని శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు.ఆది ఉపయోగంలోకి వస్తె ఈ ప్రాంత నిరుపేద గర్భిణులకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందో మీకు తెలియట్లేదా అని అన్నారు. ప్రతి ఒక్కరు పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలో డబ్బులు పెట్టి డెలివరీ చేసుకోలేక చాలా ఇబ్బంది పడుతున్నారని దాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరగా ప్రారంభించాలని సూచించారు. పట్టణంలో ని అక్కపెల్లి చెరువు లిఫ్ట్ పనులు మా ప్రభుత్వం లో మొదలు పెట్టినా అవి ఎలా ఉన్నాయో అలానే ఉన్నవని దాన్ని నిర్లక్ష్యం చేస్తున్నది మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. సమీకృత కూరగాయల మార్కెట్ మా ప్రభుత్వం హయంలో నిర్మాణం పూర్తి చేస్తే దాన్ని నిరుపయోగంగా ఉంచారని, కూరగాయలు, బట్టల వ్యాపారులు అందరితో మాట్లాడి వారిని మార్కెట్ లో కూర్చునేలా చేసి దేవస్థానం కు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా చేయండని మీరు అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా కూడా మేమేదోఅధికారంలో ఉన్నట్లు మీరు ప్రతి పక్షంలో ఉన్నట్లు మా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని మా గత ప్రభుత్వంనీ విమర్శించడం సరికాదని పేర్కొన్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం 50 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పాలించిన సమయంలో చేసిన అభివృద్ధి పనులకంటే మా గత బిఆర్ఎస్ పార్టీ తొమ్మిదిన్నర సంవత్సరాల్లో మా అధినేత కేసీఆర్ నాయకత్వంలో మీకంటే రెండింతలు అభివృద్ధి చేయడం జరిగిందని ఈ సందర్భంగా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి విమర్శలు మానుకుని ధర్మపురి అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్ కుమార్, పట్టణ కన్వీనర్ బండారి రంజిత్, సీనియర్ నాయకులు ఓడ్నాల మల్లేశం, సంగి శేఖర్, చిలువేరి శ్యాంసుందర్, పెరుమాండ్ల ఎల్లగౌడ్, చిర్నేని నర్సయ్య, చుక్క రవి, బండారి అశోక్, తరాల కార్తీక్, అనంతుల లక్ష్మణ్, గుర్రాల సుధాకర్, సయ్యద్ ఆసిఫ్, బాకీ శేఖర్, షమీమా, ముత్తినేని లక్ష్మణ్, మొలుగురి రాజన్న, కాశెట్టి విజయ్, చిపిరిశెట్టి రాజన్న, మూటపెల్లి లడ్డు, అవునూరి శ్రీకాంత్, షెకెల్లి సాయి, మూటపెల్లి రాహుల్, మొలుగూరి ప్రశాంత్, దుర్గం రవి తదితరులు పాల్గొన్నారు.

# రీజెన్సీ సిరామిక్ వ్యవస్థాపకుడు జీఎన్ నాయుడు కన్నుమూత

యానాం,ఏప్రిల్ 29 : ప్రముఖ పారిశ్రామికవేత్త, యానాం రీజెన్సీ గ్రూపు ఆఫ్ కంపెనీస్ అధినేత డాక్టర్ జీఎన్ నాయుడు(87) కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. 1983లో రీజెన్సీ సెరామిక్స్‌ను జీఎన్ నాయుడు ప్రారంభించారు. యానాంలోని రీజెన్సీ సెరామిక్స్ కంపెనీలో గతంలో భారీ విధ్వంసం చోటు చేసుకుంది. 2012 జనవరిలో కార్మికులు తమ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ఆ సమయంలో కార్మిక సంఘం నాయకుడి మృతితో మిగతా కార్మికులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ప్లాంట్‌లోకి ప్రవేశించి పెను విధ్వంసం సృష్టించారు. పరిశ్రమలోని వాహనాలు, యంత్రాలకు నిప్పు పెట్టి ధ్వంసం చేశారు. కంపెనీ రికార్డులను తగలబెట్టారు. ఈ ఘటనలో రీజెన్సీ కంపెనీ ప్రెసిడెంట్ కేసీ చంద్రశేఖర్ ప్రాణాలు కోల్పోయారు. ఈ హింసాత్మక ఘటన కారణంగా రీజెన్సీ సెరామిక్స్ కంపెనీ లాకౌట్ ప్రకటించింది. దాదాపు దశాబ్దం పాటు మూతపడిన ఈ కంపెనీని 2024లో తిరిగి పునరుద్ధరించారు.

# అత్యాచార బాధిత మహిళకు భరోసా

## కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్న శైలజ

అమరావతి,ఏప్రిల్ 29 : విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. బుధవారం ఈ ఘటనలో బాధిత మహిళకు రాయపాటి శైలజ వీడియో కాల్ చేసి.. ఫోన్‌లో పరామర్శించారు. న్యాయం చేస్తామని ఈ సందర్భంగా బాధితురాలికి రాయపాటి శైలజ హామీ ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను రాయపాటి శైలజ.. బాధితురాలిని అడిగి తెలుసుకున్నారు. పల్నాడు జిల్లా రెంటచింతలకు చెందిన దంపతులు ఉపాధి నిమిత్తం విశాఖపట్నంలో నివసిస్తున్నారు. గత ఆదివారం సాయంత్రం వివాహిత విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించింది. గుర్తు తెలియని వ్యక్తి జనరల్ బోగిలో ఉన్న ఆమెను ఏసీ బోగిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. బాధిత మహిళ.. రెంటచింతల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వైద్య పరీక్షల నిమిత్తం ఆమెను మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ అత్యాచార ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ అత్యాచార ఘటన బహిర్గతం కావడంతో ఈ ఘటనపై రెంటచింతల పోలీసులతో మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ మాట్లాడారు. నిందితుడిని కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని పోలీసులకు రాయపాటి శైలజ సూచించారు.

# ఆకివీడు రామాలయ కేసు డిస్పోజ్ చేసిన హైకోర్టు

అమరావతి,ఏప్రిల్ 29 : ఆకివీడు రామాలయంపై వేసిన పిల్‌ను ఏపీ హైకోర్టు డిస్పోజ్ చేసింది. ఇదే అంశంపై ఇప్పటికే హైకోర్టులో మరో బెంచ్ ముందు రిట్ పిటిషన్‌తో పాటు కోర్టుధిక్కరణ పిటిషన్ కూడా పెండింగ్‌లో ఉన్నాయని కోర్టు తెలిపింది. అక్కడే తేల్చుకోవాలని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈ పిల్‌ను ముందుగా డిస్మిస్ చేస్తామని హైకోర్టు చెప్పగా.. పిల్ తరఫున హాజరైన న్యాయవాది శ్రవణ్ కుమార్ డిస్పోజ్ చేయాలని అభ్యర్థించారు. దీంతో పిల్‌ను డిస్పోజ్ చేస్తున్నట్లు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ధర్మాసనం ప్రకటించింది.




# నెట్‌ఫ్లిక్స్‌కు ఫిక్సయిన డెకాయిట్

టాలీవుడ్ యువ కథానాయకుడు అడివి శేష్, అందాల నటి మృణాల్ ఠాకూర్ కలిసి నటించిన యాక్షన్ ప్రేమకథ డెకాయిట్ ఇప్పుడు డిజిటల్ వేదికపైకి రానుంది. థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి ఈ చిత్రం మంచి వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్లింది. విడుదలై మూడు వారాలు దాటినా కూడా వారాంతాల్లో గట్టి కలెక్షన్స్ రావడం ఈ చిత్రం ఎంత పెద్ద విజయం సాధిస్తుందనేది తెలియజేస్తుంది. ఈ విజయానికి ప్రధాన కారణం హీరో అడివి శేష్ సహజ నటన, మృణాల్ ఠాకూర్ అభినయం. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో అందించిన నేపథ్య సంగీతం సినిమా భావోద్వేగాలను మరింత ఎలివేట్ చేసింది. కథలో యాక్షన్, ఎమోషన్, ప్రేమ వంటి అంశాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ఇప్పుడు ఇదే చిత్రం ఓటీటీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ డిజిటల్ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్ర స్ట్రీమింగ్ హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. తాజా అప్‌డేట్స్ ప్రకారం, మే 8 నుంచి దేశవ్యాప్తంగా పలు భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, డిజిటల్ రిలీజ్ దాదాపు ఖరారైనట్టే తెలుస్తోంది. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన ప్రేక్షకులకు, లేదా మరోసారి ఈ యాక్షన్ ప్రేమకథను ఆస్వాదించాలనుకునే వారికి ఇది మంచి అవకాశంగా భావిస్తున్నారు.



## బుర్ర తక్కువై..హనుమాన్ వదులుకున్నా

నటి ఫరియా అబ్దుల్లా వ్యాఖ్యలు బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని అందుకున్న హనుమాన్ సినిమా చిన్న సినిమాగా మొదలై ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించి కొత్త రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో నటీనటులందరికీ మంచి గుర్తింపు లభించింది. అయితే ఈ బ్లాక్‌బస్టర్ అవకాశాన్ని తానే మిస్ చేసుకున్నానని నటి ఫరియా అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. తాజాగా తన కొత్త సినిమా గాయపడ్డ సింహం మే 1 విడుదలవుతున్న సందర్భంగా ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఫరియా, తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకుంది. 'జాతిరత్నాలు' తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చిన సమయంలో కథల ఎంపికపై సరైన అవగాహన లేకపోవడం వల్ల 'హనుమాన్' వంటి మంచి ప్రాజెక్ట్‌ను కోల్పోయానని ఆమె తెలిపింది. ఆ సమయంలో స్క్రిప్ట్‌లను ఎలా అంచనా వేయాలో తెలియదు. మంచి కథను గుర్తించడంలో తప్పు చేశాను. నిజం చెప్పాలంటే అప్పుడు ఆలోచించకుండా 'నో' చెప్పాను. ఇప్పుడు సినిమా రిజల్ట్ చూసాక చాలా బాధగా ఉంది అంటూ ఫరియా తన మనసులోని మాటను బయటపెట్టింది. దర్శకుడు ప్రశాంత్ వర్మ, హీరో తేజ సజ్జాలను ఎక్కడ కలిసినా ఈ విషయాన్ని గుర్తుచేసుకుంటానని కూడా తెలిపింది. ఆ సమయంలో నిజంగా నాకు బ్రెయిన్ లేదు. బుద్ధిలేక నో చెప్పాను.. నిజానికి నాకు కథను ఎలా జడ్జ్ చేయాలో తెలియదు. ఇకపై కెరియర్లో కథలు ఎంచుకునే విషయంలో జాగ్రత్తగా ఆచితూచి అడుగులు వేస్తానని తెలిపింది. ఇక ఫరియా వదులుకున్న ఆ పాత్రను చివరకు అమృత అయ్యర్ దక్కించుకోగా, ఆ సినిమాతో ఆమెకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. ఇండస్ట్రీలో ఒకరు వదులుకున్న అవకాశం మరొకరికి వరంగా మారుతుందనే విషయాన్ని ఈ ఉదాహరణ మరోసారి రుజువు చేసింది. ప్రస్తుతం ఫరియా తన ఆశలన్నీ 'గాయపడ్డ సింహం' సినిమాపైనే పెట్టుకుంది. ఈ చిత్రంతో మంచి విజయాన్ని అందుకుని తన కెరీర్‌కు కొత్త ఊపునివ్వాలని భావిస్తోంది.




## పాత్ర కోసం రిస్క్‌కు వెనకాడని రష్మిక


పాత్ర కోసం ఎంత రిస్క్ అయినా తీసుకునే కథానాయికల్లో రష్మిక ముందు వరుసలో ఉంటారు. తాజాగా ఆమె మరోసారి నటనపై తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. తాను నటిస్తోన్న 'మైసా' కోసం మునుపెన్నడూ లేనివిధంగా కష్టపడుతున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో రష్మిక గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. ఈ సినిమా కోసం ఆమె చేసిన సవాలుతో కూడిన స్టంట్స్ గురించి 'మైసా' డైరెక్టర్ రవీంద్ర పుల్లె తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. రష్మిక పోషిస్తున్న పాత్ర పేరు 'మైసా'. చాలా ప్రభావవంతమైన పాత్ర. ఆమె ప్రదర్శించే కోపం, ఆవేశం ఈ సినిమాకు హైలైట్. ఇటీవలే కేరళలోని అతిరపల్లి జలపాతం వద్ద ఒక క్లిష్టమైన యాక్షన్ సీన్ చిత్రీకరించాం. రష్మిక డూప్ లేకుండా 80 అడుగుల ఎత్తు నుంచి దూకారు. ఆ సమయంలో ఆమె చేతులకు, కాళ్లకు గాయాలయ్యాయి. అయినా విరామం తీసుకోకుండా షూటింగ్‌లో పాల్గొన్నారు. ఆమె నిబద్ధత చూసి చిత్రబృందమంతా ఆశ్చర్యపోయిందని తెలిపారు. ఈ చిత్రం కోసం అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ కెచా ఖంపక్డీ ఆధ్వర్యంలో రష్మిక శిక్షణ పొందినట్లు డైరెక్టర్ వెల్లడించారు. బ్యాంకాక్‌లో వారం రోజుల పాటు ప్రతిరోజూ 8 గంటల పాటు కఠినమైన యుద్ధ విద్యలను నేర్చుకున్నట్లు తెలిపారు. మార్షల్ ఆర్ట్స్, గిరిజన పోరాట పద్ధతులను కలిపి ఈ సినిమా కోసం ఓ కొత్తతరహా యాక్షన్ శైలిని డిజైన్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.






## బన్సాలీ సినిమాలో రామ్‌చరణ్ బదులు..ధనుష్

ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తన సినిమాల ద్వారా విజువల్ గ్రాండియర్‌కు కొత్త అర్థం తీసుకొచ్చిన వ్యక్తిగా పేరు పొందారు. ఆయన తెరకెక్కించే ప్రతి చిత్రం విజువల్ వండర్‌గా నిలుస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ నేపథ్యంలో భన్సాలీ ప్రొడక్షన్స్ నుంచి రాబోతున్న మరో భారీ ప్రాజెక్ట్ ఇప్పుడు సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. భారీ బ్జడెట్‌తో రూపొందనున్న ఈ మైథోలాజికల్ జంగిల్ డ్రామాను పి.ఎస్. మిత్రన్ దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాతో మిత్రన్ హిందీ చిత్రసీమలోకి అడుగుపెడుతున్నారు. అడవి నేపథ్యంలో సాగే పౌరాణిక గాథను అత్యాధునిక సాంకేతికతతో, భన్సాలీ స్టైల్ గ్రాండియర్‌తో తెరకెక్కించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం మొదట మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పేరును పరిశీలించినట్లు సమాచారం. ఈ పాత్రకు ఆయన సరిపోతారని భావించినప్పటికీ, పలు కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ ఆయన చేతిలోకి రాలేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ అవకాశం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్‌ని వరించిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ధనుష్ తన విభిన్నమైన పాత్రల ఎంపికతో ప్రేక్షకులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంటూ వస్తున్నాడు. ప్రత్యేకంగా కంటెంట్ ఆధారిత సినిమాల్లో తనదైన ముద్ర వేసిన ఆయనకు ఈ మైథోలాజికల్ పాత్ర మరో మైలురాయిగా నిలిచే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పాత్రకు అవసరమైన నటన, యాక్షన్, భావోద్వేగాలను సమర్థంగా ప్రదర్శించగల సామర్థ్యం ధనుష్‌లో ఉందనే నమ్మకంతోనే భన్సాలీ టీమ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాక్. ఈ సినిమా కథాంశం పురాణ కాలం నేపథ్యంలో అడవిలో జరిగే సంఘటనల చుట్టూ తిరుగుతుందని సమాచారం. గ్రాండియర్ విజువల్స్, శక్తివంతమైన కథనం, సాంకేతిక నైపుణ్యంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రామ్ చరణ్ నుంచి ధనుష్ చేతికి వెళ్లిన ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇటు దక్షిణాది, అటు బాలీవుడ్ ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తుండగా, ఈ మైథోలాజికల్ జంగిల్ డ్రామా ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.





## వారణాసికి ప్రపంచ మార్కెట్

అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి తన సినిమాలతో పాన్ ఇండియా సహా... మరెన్నో సరికొత్త మార్కెట్లకి దారి వేశారు. ఆ దారి తెలుగు సినిమాలకు గత కొన్నేళ్లుగా రాచబాటగా మారింది. 'బాహుబలి' సినిమాల తర్వాత జపాన్ సహా ఎన్నో దేశాల్లో తెలుగు సినిమాలపై ఆసక్తి పెరిగింది. ఇప్పుడు అదే తరహాలో మరిన్న దేశాల్లో వారణాసిని తీసుకెళ్లేలా దర్శకుడు రాజమౌళి ప్లాన్ వేస్తున్నారు. మార్కెట్‌ను పెంచుకోవడం లక్ష్యంగా ప్రణాళికలు వేస్తున్నారు. వారణాసి' సినిమాతో మరిన్ని కొత్త మార్కెట్లనీ కొల్లగొట్టాలనే ప్రణాళికల్ని ఆ చిత్రబృందం సిద్ధం చేసింది. ముఖ్యంగా దక్షిణ అమెరికాతోపాటు, లాటిన్ అమెరికా దేశాల మార్కెట్‌పైన గురిపెట్టినట్టు తెలుస్తోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com